


www.aksharamteluguddaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 02 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 167 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

**భారీ వర్షాలతో తెలంగాణలో 117 గ్రామాలకు రాకపోకలు బంద్..!**



2



# 11 జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్..

హైదరాబాద్: (అక్షరంన్యూస్)

తెలంగాణ వ్యాప్తంగా రెండు రోజుల పాటు అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో భారీ వర్షాల వల్ల ఏ విధమైన ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్ అండ్ బీ యంత్రాంగాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అప్రమత్తం చేశారు.ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో11 జిల్లాలల్లో రెడ్ అలెర్ట్ జారీ చేసిన నేపథ్యంలో ఆయా జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. తెగిపోయేందుకు అవకాశం ఉన్న చెరువులు, కుంటలకు తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నిరంతరం అధికారులతో టెలిఫోన్‌లో మాట్లాడుతూ చేపట్టాల్సిన సహాయకచర్యలపై సూచనలు చేస్తున్నారు. ఎక్కడా ఏ చిన్న ఇబ్బంది జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో జిల్లాల వారీగా టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేశామని, ప్రజలు ఏ అవసరం ఉన్నా కాల్ చేయాలని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం నల్గొండ, ఖమ్మం, కరీంనగర్, వరంగల్, జనగామ, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, మహబూబాబాద్ వంటి 11 జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో ఆయా జిల్లాల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ రోజు ఉదయం 4 గంటల నుంచే వివిధ జిల్లాల కలెక్టర్లు, ఆర్ అండ్ బీ శాఖ క్షేత్రస్థాయి అధికారులతో మంత్రి నిరంతరం సమీక్షస్తున్నారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఎలాంటి పరిస్థితుల్లోనైన ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని సూచించారు. అంతే కాదు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్షాలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని చెప్పిన మంత్రి.. హైడ్రాతో గొలుసుకట్టు చెరువులను పునరుద్దరణ చేస్తున్నామని.. వచ్చే ఏడాది నుంచి హైదరాబాద్ కు వరద ముంపు ఉండదని.. అయన చెప్పారు.

ఇక నల్గొండ జిల్లాలో గత 24 గంటలుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో పాటు.. మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రజలను 2లో

## భారీ వర్షాలు.. అధికారులెవరూ సెలవులు పెట్టొద్దు: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: (అక్షరంన్యూస్)

తెలంగాణలో భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది ఎవరూ సెలవులు పెట్టొద్దని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావుతో కలిసి అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. మున్సిపల్, విద్యుత్, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. వరద ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ సహాయం కోసం చర్యలు చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ అవసరం వచ్చినా అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇవ్వాలని తెలిపారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆదేశించారు. కాంగ్రెస్ కార్యకర్తలు కూడా సహాయక చర్యల్లో పాల్గొనాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. “కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలి. మున్సిపల్, నీటిపారుదల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి. సెలవులు పెట్టిన వారు వెంటనే విధుల్లో చేరాలి. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దు” అని రేవంత్‌రెడ్డి సూచించారు.

# జలదిగ్భంధంలో ఖమ్మం

## డ్రోన్ విజువల్స్




ఖమ్మం:(అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్ మండలంలోని జలగంనగర్-ఖమ్మం కాల్వొడ్డు ప్రాంతాల్లోకి మున్నేరు వరద పోటెత్తింది. దీంతో ఆయా ప్రాంతాల్లో ఉండేవారు బయటకు రాలేకపోతున్నారు.క్కడున్న వారు సాయం కోసం ఎదురుచూస్తున్నారు. రక్షణ కోసం ఎత్తుగా ఉన్న బిల్డింగుల్లోకి చేరుకుని ప్రాణాలను రక్షించుకునేందుకు నరకయాతన పడుతున్నారు. కొంతమంది స్థానికులు అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. మరోవైపు ప్రకాశ్ నగర్ బ్రిడ్జివైపున ఏడుగురు వ్యక్తులు వరద నీటి ప్రవహంలో చిక్కుకుపోయారు. వారి కోసం కూడా అధికారులు రక్షణ బృందాలను పంపించారు. వారి కోసం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.మున్నేరు నది పూర్తి నీటి సామర్థ్యం కన్నా ఎక్కువగా ప్రవహిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, మున్నేరుపై ఉన్న వంతెనపై నుంచి భారీ వాహనాలు, బస్సుల రాకపోకలను అధికారులు నిలిపివేశారు.మధిరలో డిప్యూటీ సీఎం పర్యటన..కాగా.. మధిరలో ముంపు ప్రాంతాల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటిస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రి భవనంలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని భట్టివిక్రమార్క పరిశీలించారు. పాలేరు నియోజకవర్గంలో భారీ వర్షం కురుస్తోంది. చెరువులు కుంటలకువ ర్షపు నీరు భారీగా చేరడంతో వాగులు. చెరువులు పొంగుతున్నాయి. పలు గ్రామాల్లో ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరింది. వర్షం ధాటికి చెట్లు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. కొత్తగూడెం విద్యానగర్ ప్రాంతంలో రాకపోకలకు అంతరాయం.. కొత్తగూడెం విద్యానగర్ ప్రాంతంలో ఖమ్మం - కొత్తగూడెం ప్రధాన రహదారిపై వరద నీరు భారీగా చేరింది. రహదారి చెరువును తలపిస్తోంది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బంగాళాఖాతంలో వాయుగుండం ఇంకా కొనసాగుతునే ఉంది. తెలుగు రాష్ట్రాల్లో నేడు, రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు ఉంటయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే పలు జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించిన విషయం తెలిసిందే.

# భారీ వర్షాలు..

## తెలంగాణకు 9 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు



హైదరాబాద్: (అక్షరంన్యూస్)

తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాల పరిస్థితిపై అమిత్ షా దృష్టికి తీసుకెళ్ళామని చెప్పారు కేంద్రమంత్రి బండి సంజయ్. ఖమ్మం జిల్లా పరిస్థితిని కూడా అమిత్ షాకు వివరించినట్లు చెప్పారు.ఖమ్మం జిల్లాలో 110 గ్రామాలు ముంపునకు గురవడంతో పాటు ప్రకాశ్ నగర్ లోగుట్టపై పలువురు వరదల్లో చిక్కుకున్నట్లు చెప్పామన్నారు.అమిత్ షా ఆదేశాలతో తెలంగాణకు 9 ఎన్డీఆర్ ఎఫ్ బృందాలు వచ్చినట్లు బండి సంజయ్.

# వరంగల్ జిల్లాలో విస్తారంగా వర్షాలు

హైదరాబాద్: (అక్షరంన్యూస్)

ఉమ్మడి వరంగల్ జిల్లాలో శనివారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ములుగు జిల్లా ఏటూరునాగారం ఏజెన్సీలో వాగులు, వంకలు పొంగిపొ ర్లుతున్నాయి. దీంతో ఏటూ రునాగారం-వరంగల్‌కు 2లో

## అధికారులకు సెలవులు రద్దు చేసి.. 24 గంటలు అప్రమత్తంగా ఉండండి..



హైదరాబాద్: (అక్షరంన్యూస్)

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి ఎక్కడికక్కడ అత్యవసర సేవలు అందించేందుకు బృందాలు ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు సూచించారు. అవసరమైతే సైన్యం సహాయం తీసుకోవాలని.. ప్రత్యేక హెలికాప్టర్లను తెప్పించాలని అన్నారు.నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలోని కొండభీమనపల్లి బీసీ గురుకుల పాఠశాలలో రాత్రిపూట

# జేఎన్టీయూ పరిధిలోని అన్ని పరీక్షలు వాయిదా




హైదరాబాద్: (అక్షరంన్యూస్)

జేఎన్టీయూ యూనివర్సిటీ పరిధిలో సోమవారం (సెప్టెంబర్ 2) జరగాల్సిన అన్ని పరీక్షలు వాయిదాపడ్డాయి. తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు యూనివర్సిటీ పరిధిలోని అన్ని పరీక్షలు వాయిదా వేస్తున్నట్లు రిజిస్ట్రార్ వెంకటేశ్వర రావు సర్క్యులర్ జారీ చేశారు.దీంతో సోమవారం జరగాల్సిన ఎంబీఏ, బీటెక్ సప్లిమెంటరీ పరీక్షలన్నీ వాయిదా పడ్డాయి. పోస్ట్ పోన్ అయిన ఎగ్జామ్స్ అన్నీ సెప్టెంబర్ 5న నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ తెలిపారు. ఎల్లుండి జరగాల్సిన పరీక్షలన్నీ యథాతథంగా జరుగుతాయని రిజస్ట్రార్ చెప్పారు.మరోవైపు భారీ వర్షాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్కూళ్లకు సెలవులు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం..మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నందును ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.. డీఆర్ ఎఫ్, ఫైర్ సేఫ్టీ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలను అలెర్ట్ చేసింది. సహాయక చర్యల కోసం కంట్రోల్ రూం, హెల్ఫ్ లైన్ సెంటర్లను ఏర్పాటు చేసింది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలో రెస్క్యూ టీం రాష్ట్రవ్యాప్తంగా మోహరించాయి.. మరోవై పు కేంద్ర ప్రభుత్వం కూడా అదనంగా 9 ఎన్డీఆర్ ఎఫ్ రెస్క్యూ టీంలను తెలంగాణకు పంపించిచింది.

# స్టే సేఫ్ తెలంగాణ..

## తప్పనిసరైతే తప్ప బయటకు వెళ్లొద్దు

హైదరాబాద్: (అక్షరంన్యూస్)

స్టే సేఫ్ తెలంగాణ.. భారీ వర్షాల నేపథ్యంలో తెలంగాణ ప్రజలకు, పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (%ఖు=%) విజ్ఞప్తి చేశారు. తప్పనిసరి అయితే తప్ప, దయచేసి బయటికి వెళ్లొద్దని సూచించారు. చిన్నారులు, వృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. తాత్కాలిక నిర్మాణాలు, పాడుబడ్డ భవనాలకు దూరంగా ఉండాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలని, సహాయచర్యల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. వరద ప్రభావిత ప్రజలకు సహాయం చేయాలని ఎక్స్ వేదికగా సూచించారు.



## 11 జిల్లాల్లో రెడ్ అలెర్ట్.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి కోమటిరెడ్డి

మొదటిపేజీ తరువాయి

కోరారు. జిల్లాల్లో గ్రామాల వారీగా కురుస్తున్న వర్షాపాతం.. జిల్లాలోని తాజా వాతావరణ పరిస్థితులపై ఎప్పటికప్పుడు కలెక్టర్ తో సమాచారం తెప్పించుకుంటున్న మంత్రి.. కలెక్టర్ తో పాటు ఇతర జిల్లా అధికారులకు నిరంతరం సూచనలు చేస్తున్నారు. వర్షం అంతకంతకు పెరుగుతున్న నేపథ్యంలో అధికారులందరు అప్రమత్తంగా ఉండాలని, ఏ ఒక్కరు విధులకు గైర్హాజరు కాకుండా చూసుకోవాలని కలెక్టర్ నారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీకి ఆదేశాలు జారీ చేశారు.ముఖ్యంగా వర్షాల నేపథ్యంలో ఇళ్లలోకి నీరు వచ్చే ప్రాంతాలను గుర్తించడంతో పాటు.. విద్యుత్ సరఫరా విషయంలో తగు జాగ్రత్తలు తీసకోవాలని, స్తంభాలకు విద్యుత్ సరఫరా జరగకుండా ఎలక్ట్రిటీ శాఖ అధికారులు రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది వీధివీధిలో అలెర్ట్‌గా ఉండి మ్యాన్ హోల్స్ అడ్డంకులను తొలగించి వర్షపునీరు వెళ్లేలా చూడాలని చెప్పారు. కూలిపోయేందుకు అవకాశం ఉన్న ఇండ్లలో ఉంటున్న ప్రజలను తక్షణం ఖాళీ చేయించాలని.. ఎంతమంది ప్రజలు వచ్చినా ఇబ్బందులు రాకుండా ఉండేలా పునరావాసా కేంద్రాన్ని తక్షణం అందుబాటులోకి తేవాలని మంత్రి కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఇవే కాకుండా.. గ్రామాలు, పట్టణాలలోని మంచి నీటి ట్యాంకులు కలుషితం కాకుండా తగు చర్యలు చేపట్టడంతోపాటు, అంటు వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్, క్లోరినేషన్ లను చేపట్టాలని తెలిపారు. అంతేకాదు, వైద్య బృందాలను అప్రమత్తం చేయాలని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తగు మందులను సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు అత్యవసరం అయితే తప్పా ఇళ్లు విడిచి బయటకు రారాదని.. ఏదైనా ఇబ్బందికర పరిస్థితులు ఉంటే ప్రభుత్వ కంట్రోల్ రూం ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి తెలియజేయాలని ఆయన కోరారు.ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు, ట్రాన్స్ కో, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, మున్సిపల్, పోలీసు, వ్యవసాయ శాఖ అధికారులంతా అందుబాటులో ఉంటూ ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా కంట్రోల్ రూమ్ 24 గంటలు పని చేసే విధంగా సిబ్బంది 3 షిఫ్టులుగా ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు.నల్గొండ ప్రజలకు ఏదైన తక్షణ సహాయం అవసరంఉంటే.. 1800 4251 442 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రజలకు సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు ప్రాణహాని, ఆస్తి నష్టం జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండి పనిచేయాలని అధికారులకు దిశానిర్ధేశం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉందని.. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా కల్పించారు.

## వరంగల్ జిల్లాలో వర్షాలు.. లోతట్టు ప్రాంతాలు జలమయం..

మొదటిపేజీ తరువాయి

రాకపోకలు నిలిచిపోయాయి. మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో వరదనీరు ఇళ్లలోకి చేరింది. దీంతో జనాలు ఇబ్బందులు పడుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వాగులు, వంకలు పొంగుతున్నాయి. పలు చెరువులు మత్తడి పోస్తున్నాయి. అధికారయంత్రాంగం అప్రమత్తమైంది.పంట పొలాలు నీటమునగగా, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కల్వర్టులు, రహదారులపై నుంచి వరద పోటెత్తడంతో పలు ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వరంగల్ జిల్లాలో సగటు వర్షపాతం 5.96 సెంటీమీటర్లు కాగా, అత్యధికంగా నెక్కొండ మండలంలో 10.17సెంటీ మీటర్లుగా నమోదైంది. భారీ వర్షానికి చెన్నారావుపేటలో కట్టమ్మకు చెందిన పెంకుటిల్లు కూలిపోయింది. జల్లి గ్రామంలో రేకులషెడ్ పైకప్పు ధ్వంసమైంది. ఖానాపురం మండలం నాజీతండా శివారులోని వాగు ఉప్పొంగడంతో శనివారం రెండుగంటల పాటు రాకపోకలు నిలిచిపోయాయి. పంచాయతీ కార్యదర్శి బాలు, ఎస్ఐ రఘుపతి జేసీబీతో వాగులోని చెట్లకొమ్మలు తొలగించారు. కొంతసేపు గుంజేడుకు వెళ్లేవారిని జాతీయ రహదారి మీదుగా పంపారు.పెద్దవంగర మండలంలోని విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. ములుగు జిల్లా ములుగు మండలంలోని సర్వాపురం-జగ్గన్నగూడెం గ్రామాల మధ్యలో బొగ్గులవాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో జగ్గన్నగూడెం, సర్వాపురం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఏటూరునాగారం మండలంలో పిడుగుపాటుకు పలు ఇండ్లలోని రిఫ్రిజిరేటర్లు, టీవీలు, ఫ్యాన్లు కాలిపోయాయి. దొడ్ల, ఎలిశెట్టిపల్లి సమీపంలో జంపన్నవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. మంగపేట మం డలం మంగపేట-బోరునర్సాపురం గ్రామాల మధ్య గౌరారం వాగు ఉధృతి బోరునర్సాపురం తీరం వైపునకు మళ్లడంతో ఆ ప్రాంత రైతులు ఆందోళన చెందుతున్నారు.కంట్రోల్ రూంల ఏర్పాటు.. వరంగల్ కలెక్టరేట్, నర్సంపేట జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. అలాగే ఆరెంజ్ హెచ్చరిక జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని అధికారులు సూచించారు. వరంగల్ తహసీల్దార్ కార్యాలయంలో, కంట్రోల్ రూం ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మార్వో తెలిపారు. వరంగల్ మండల పరిధిలోని ముంపు ప్రాంతాలు ఎనుమాముల, బాలాజీనగర్, చాకలి ఐలమ్మనగర్, హంటర్‌రోడ్డు ప్రాంతంలోని సాయినగర్, ఎన్టీఆర్ నగర్ లోతట్టు ప్రజలు 70136 26828 సంప్రదించాలన్నారు. నర్సంపేట పట్టణ ప్రజలు 91213 06007 సంప్రదించాలని కమిషనర్ సూచించారు. తాడ్వాయి మండ లం మేడారంలో జంపన్నవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. గోవిందరావుపేట మండలంలోని లక్నవరం సరస్సు మళ్లీ మత్తడి పోస్తున్నది. వెంకటాపురం(నూగూరు) మండలం మొర్రవానిగూడెం గ్రామానికి చెందిన మల్లమ్మకు చెందిన ఇల్లు కూలిపోయింది. భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని దేవరాంపల్లి, శంకరంపల్లి, బొప్పారం, దామెరకుంట తదితర గ్రామాల్లో పత్తి పంటలు నీట మునిగాయి. గోపాల్‌పూర్ గ్రామంలో దుర్గం రాజు ఇల్లు ధ్వంసమైంది.

## భారీ వర్షాలతో తెలంగాణలో 117 గ్రామాలకు రాకపోకలు బంద్..!

**హైదరాబాద్: (అక్షరంన్యూస్)**

భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. తెలంగాణలోని పలు గ్రామాలకు సంబంధాలు తెగిపోయాయి. ఆయా గ్రామాలకు వెళ్లే రహదారులు కొట్టుకపోవడంతో.. రాకపోకలు నిలిచిపోయాయి. ఇప్పటి వరకు అందిన ప్రాథమిక సమాచారం మేరకు 117 గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయినట్లేనని పంచాయతీ, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ గుర్తించింది. ఆయా గ్రామలకు వెళ్లే రాహదారులు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయి. అత్యధికంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 33 గ్రామాలకు వెళ్లే రహదారులు దెబ్బతినగా.. కరీంనగర్‌లో 20 గ్రామాల రోడ్లు ధ్వంసమయ్యాయి. 20 గ్రామాలకు సంబంధాలు కట్ అయ్యాయి. మహబూబాద్లో 30గ్రామాలు, ఉమ్మడి మెదక్‌లో 8 గ్రామాలకు, నిజామాబాద్‌లో 7 గ్రామాలకు, నల్గొండలో 4 గ్రామాలకు వెళ్లే రహదారులు కొట్టుకపోయాయి. ఇప్పటి వరకు కింది స్థాయి నుంచి అందిన సమాచారం మేరకు మొత్తం 117 గ్రామాలకు రాకపోకలు పూర్తి స్థాయిలో నిలిచిపోయాయి. చాలా గ్రామాలు నీట మునగడంతో గ్రామాల్లో ఇంటర్నల్ రోడ్ల డామెజ్‌ను అధికారులు అంచనా వేయలేకపోయారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత దెబ్బతిన్న గ్రామీణ రోడ్లపై స్పష్టత వస్తుందని రూరల్ ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. అయితే, యుద్ధ ప్రాతిపదికన గ్రామీణ రహదారుల పునరుద్ధరణ పనులను చేపట్టాలని పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. వర్షం తగ్గిన తర్వాత అంచనాలు సిద్ధం చేసి దెబ్బతిన్న గ్రామాల మరమ్మతులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. వీలైనంత త్వరగా తాత్కాలిక ప్రాతిపదికనైనా గ్రామీణ రహదారుల మరమ్మతులు చేపట్టి.. పునరుద్ధరణ పనులను పూర్తి చేస్తామని పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ విభాగం ఈఎన్సీగా కనకరత్నం తెలిపారు. వర్షం తగ్గు ముఖం పట్టగానే పనులు ప్రారంభిస్తామన్నారు.

## అధికారులకు సెలవులు రద్దు చేసి.. 24 గంటలు అప్రమత్తంగా ఉండండి.. భారీ వర్షాల నేపథ్యంలో హరీశ్‌రావు సూచన

మొదటిపేజీ తరువాయి

నిద్రిస్తున్న విద్యార్థులను ఎలుకలు కరవడంతో 14 మంది విద్యార్థులు గాయపడటంతో.. ఆ గురుకుల పాఠశాలను మాజీ మంత్రులు గంగుల కమలాకర్, జగదీశ్‌రెడ్డితో కలిసి హరీశ్‌రావు ఆదివారం ఉదయం స్పందించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.పూర్తిగా నిండిన చెరువులు, కాలువలు తెగకుండా ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆపదలో ఉన్న బాధితులకు సహాయక చర్యలు అందించాలని బీఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నాయని అంటున్నారని.. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అధికారులకు సెలవులు రద్దుచేసి 24 గంటలు అప్రమత్తంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

# జిల్లాలోని లోతట్టు ప్రాంత ప్రజలను ఆదుకోవాలి..

### భారీ వర్షాలకు ఇళ్ళు మునిగిపోయిన వారికి నష్ట పరిహారం చెల్లించాలి..సిపిఎం ఖమ్మం జిల్లా కమిటి





**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 1 (అక్షరంన్యూస్)**

గత 3 రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు జలమయమైన ఖమ్మంలోని లోతట్టు ప్రాంతాలను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం ఈరోజు (ఆదివారం) ఉదయం పరిశీలించింది. ఖమ్మం నగరంలోని కాల్వ ఒడ్డు, రంగనాయకుల గుట్ట, మోతీనగర్, ఎఫ్.సి.ఐ. గోడౌన్స్ ప్రాంతం, కవిరాజనగర్, వరదయ్యనగర్, ఖానాపురం హవేలి, రాపర్తినగర్ బైపాస్ ప్రాంతం, బుర్హాన్‌పురంలలో వందల సంఖ్యలో ఇళ్ళు మునిగిపోయి ప్రజలు నిరాశ్రయులయ్యారని నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ళు మునిగిపోయిన వారికి తక్షణమే 50 వేలు సహాయం అందించాలని, ఇళ్ళు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరుచేసి కట్టించాలని, నిరాశ్రయుల్కెన వారికి వెంటనే పునరావాసం కల్పించాలని కోరారు.పునరావాస కేంద్రాలుగా సిపిఎం కార్యాలయాలు:భారీ వర్షాలకు ముంపుకు గురైన ప్రాంతాల ప్రజలను ఆదుకొనేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులు, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లను సిపిఎం జిల్లా కమిటి కోరింది. 3 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, వారికి త్రాగునీరు, భోజనం తదితర వసతి సదుపాయాలు కల్పించాలని కోరారు. వసతి కేంద్రాలుగా తమ పార్టీ కార్యాలయాలను ఉపయోగించుకోవల్సిందిగా కోరారు. ఖమ్మం నగరంలోని ఎన్.ఎస్.పి.క్యాంప్‌లో గల సుందరయ్య భవనం, మంచికంటి హాల్, ఖానాపురం హవేలి పరిధిలోని సత్తెనపల్లి రామకృష్ణ భవన్, ఖమ్మం 3 టౌన్ ప్రాంతం గాంధీనగర్‌లోని ప్రజా సంఘాల కార్యాలయం లను వసతికి పునరావాస కేంద్రాలుగా ఉపయోగించుకోవాలని కోరడం జరిగింది. యుద్ధ ప్రాతిపదికన వెంటనే ప్రజలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ముంపు ప్రాంతాలను సందర్శించినవారిలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, ఎం.సుబ్బారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రం, జిల్లా కమిటి సభ్యులు మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, నందిపాటి మనోహర్, దొంగల తిరుపతిరావు, బండారు రమేష్, షేక్ బషీరుద్దీన్, నాయకులు వై.శ్రీనివాసరావు, ఎస్.కె.అఫ్జల్, డాక్టర్ సి.భారవి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో 'రామ' సహాయక చర్యలు..

### ఉదయం నుంచి సాయంత్రం వరకు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎంపీ..

### పరిస్థితిని సీఎం రేవంత్ రెడ్డికి ఫోన్ ద్వారా వివరించిన ఆర్ ఆర్ ఆర్..



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 1 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిశీలించి వాటిని పరిష్కారించేందుకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాం రెడ్డి స్వయంగా ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో పర్యటించారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం వరకు ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తూ పరిస్థితిని సమీక్షించారు. సీఎం రేవంత్ రెడ్డికి ఫోన్ ద్వారా ఈ రెండు నియోజకవర్గాల్లో నెలకొన్న పరిస్థితిని వివరించారు. అదేవిధంగా ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లతో ఫోన్ లో మాట్లాడి వరద ప్రభావిత ప్రాంతాల్లో తీసుకుంటున్న చర్యల గురించి ఆరా తీశారు. సహాయ బృందాలను రప్పించి వరదలకు ఇండ్లలో, రహదారుల పై చిక్కుకున్న వారిని కాపాడాలని సూచించారు. ఖమ్మంలోని పెద్దకూరగాయల మార్కెట్, జూబ్లీక్లబ్, కాల్వొడ్డుతో పాటు పాలేరులోని కరుణగిరి, జలగం నగర్, నాయుడుపేట, రాజీవ్ గృహకల్ప, పోలేపల్లి తదితర గ్రామాల్లో ఎంపీ పర్యటించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు చూసి చలించిపోయారు. వీలైనంత త్వరగా వర్షాల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు పరిష్కారం చూపేందుకు యంత్రాంగం కృషి చేస్తుందని ఎంపీ రఘురాం రెడ్డి తెలిపారు.

# ఉభయ జిల్లాల కలెక్టర్లతో నిరంతరం పర్యవేక్షిస్తున్న ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి..



### ఎడతెరపి లేని వానల దృష్ట్యా ప్రజలను అప్రమత్తంచేయాలని సూచన ..

**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 1 (అక్షరంన్యూస్)**

ఖమ్మం: మూడు రోజులుగా నిరంతరాయంగా వర్షాలుకురుస్తుండడంతో..ప్రజలను మరింత అప్రమత్తం చేయాలని ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ఉన్నతాధికారులను కోరారు. ఈ మేరకు శనివారం, ఆదివారం లలో ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వీ. పాటిల్ లతో ఫోన్ లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. బంగాళాఖాతం లో ఏర్పడిన అల్ప పీడనం తో తీవ్ర వర్షాలు పడుతుండడంతో చెరువులు, వాగులు ఉప్పొంగి వరద ప్రభావం నెలకొంటున్న దృష్ట్యా.. ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు. ఖమ్మంలో మున్నేరు పరిధితో పాటు.. అటు భద్రాద్రి లో లోతట్టు ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రవాణా నిలిచి.. రాకపోకలు ఆగిపోయిన మార్గాల్లో సత్వర%శీ%గా స్పందించాలని ఎంపీ కోరారు. తాను స్వయంగా పలు ప్రాంతాలను సందర్శిస్తానని ఈ సందర్భంగా రఘురాంరెడ్డి అన్నారు.

# డతెరిపి లేకుండ కురుస్తున్న వర్షాలతో అతలాకుతలం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)సెప్టెంబరు 01:**

మండలంలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండ కురుస్తున్న వర్షాలతో జనజీవనం స్తంభిం చింది.. వాగులు పొంగి పొర్లుతున్నాయి..చెరువులు మత్తళ్ల పోస్తున్నాయి. మండల కేంద్రంలోని వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై మూడు అడుగుల లోతు వరకు వర్షపు నీరు నిలిచిపోవడంతో గంట సేపు ఎక్కడి వాహనాలు అక్కడి నిలిచి పోయాయి. రఘునాథపల్లి సిఐ ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి ఆద్వర్యంలో పోలీసులు ఎక్సకవేటర్ ద్వారా రోడ్డు ప్రక్కన నిర్మించిన కాలువలలో ఇరుక్కపోయిన చెత్తచెదారంను తీసి వేసి రోడ్డుపై నిలిచిన వర్షపు నీటిని తొలగించి వాహనాల రాపోకలను పునరుద్ధరించడంతో వాహనచోదకులు ఊపిరి పీల్చుకున్నారు, రాకపోకలను పునరుద్ధరించిన పోలీసులను వాహన చోదకులు అభినందనలు తెలిపారు

## బీజేఎంసీ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షునిగా అంకం శ్రీనివాస్ నేత



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 01 / అక్షరం న్యూస్ :**

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ వీవర్ సెల్ ప్రధాన కార్యదర్శి అంకం శ్రీనివాస్ నేత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆరె మైసమ్మ దేవాలయం సమీపంలోని ఫంక్షన్ హాల్లో కార్పొరేషన్ పరిధిలోని పద్మశాలీలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అంకం శ్రీనివాస్ మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పాటైన పద్మశాలి సంఘం మొట్టమొదటి అధ్యక్షుడిగా తనను ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్పొరేషన్ లో పద్మశాలి సంఘం అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో పద్మశాలి కులస్తుల కొరకు ఎలాంటి భవనం లేదని గుర్తు చేశారు. త్వరలోనే స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర, రెవెన్యూ శాఖ మంత్రిని సభ్యులతో కలిసి బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో పద్మశాలి కులస్తులకు భవనానికి స్థలాన్ని కేటాయించాలని కోరుతామని తెలిపారు. దీంతోపాటు సమాజంలో పద్మశాలి కులస్తులు రాజకీయంగా వెనుక పడ్డారని వీలైనంతమంది రాజకీయాలలోకి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గద్దె శంకరయ్య, శిరం దాస్ ఉదయ్ కుమార్, కోశాధికారులు. శిరం దాస్ బుచ్చయ్య, బొమ్మ రెడ్డయ్య, గాజుల రమేష్, కాటబత్తిన లక్ష్మీనరసయ్య, శిరందాస్ సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాపోలు అశోక్, అంకం గోపాల్, కార్య నిర్వహణ సభ్యులు గాజుల పాండు, గాజుల చంద్రశేఖర్, గాజుల అనంత స్వామి, గూడూరి సురేష్, బాబండ్ల రవి, కందుల మల్లికార్జున, నక్క రమేష్, నన్న రమేష్, పల్నాటి మల్లికార్జున వెంకటేష్, సలహాదారులుగా గజం నరసింహ, కర్నాటి మనోహర్, పల్నాటి నర్సింగ్ రావు, బక్క రమేష్, మంగలంపల్లి సతీష్, ఎక్కలా దేవి యాదగిరి, దాసరి నాందేవ్, ఇటికల నర్సింగ్, పద్మశాలి సంఘం యువజన అధ్యక్షుడిగా దాసరి రమేష్, ఉపాధ్యక్షుడిగా ఆనందం కౌశిక్, ప్రధాన కార్యదర్శిగా అంకం లోకేష్, సభ్యులుగా చెట్టి అశోక్, మురి మురి సంతోష్ ధ్యావనపల్లి మధు, సలహాదారులుగా తుమ్మిశెట్టి ప్రసాద్, యామిని, జంగయ్య, భావండ్ల నవీన్ కుమార్, గంజి శ్రీనివాస్, కర్నాటి నవీన్ తదితరులు ఎన్నికయ్యారు.

## యాదవ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడిగా రమేష్



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), సెప్టెంబరు 01:**
యాదవ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడిగా మండలంలోని కుర్చపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తోటకూరి రమేష్ ను నియమిస్తు యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు తాటికొండ వెంకటేష్ యాదవ్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తోటకూరి రమేష్ మాట్లాడుతూ సమితి లక్ష్యాలతో పాటు ఆశయాలను నేరవేర్చడానికి అంకిత భావంతో కృషి చేస్తానని అన్నారు. నియామకానికి సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## మండల ప్రజల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు తహసీల్దార్ ముజీబ్

**మద్నూర్ /సెప్టెంబర్ 01 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల పట్ల మద్నూర్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరం అయితే తప్ప, మిగతా సమయంలో ఇంట్లో నుండి బయటకు రావద్దు మద్నూర్ తహసీల్దార్ ముజిబ్ కోరడం జరుగుతుంది. వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత సాధార పనులకు బయటకు రావాలని తెలియజేశారు. భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మద్నూర్ తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మండల ప్రజలు భారీ వర్షాల వల్ల ఇల్లు కూలిన, వాగులు పొంగిన, ప్రమాదాలు సంభవిస్తే వెంటనే కంట్రోల్ రూమ్ నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని కోరారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం గోజేగావ్ గ్రామం వద్ద ఉన్న లేండి వాగు ప్రవాహాన్ని మండల తహసీల్దార్ ముజిబ్ గిర్దవార్ శంకర్ తో కలిసి పరిశీలించారు. మిగతా వాగులు వంకలు ఉన్నచోట ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాగుల ప్రవాహం ఉన్నట్టయితే వాగులను దాటవద్దని, విద్యుత్తు స్తంభాలు, వైర్లకు తాగలకుండా తగు జాగ్రత్తలు ప్రజలు తీసుకోవాలని తెలిపారు. వర్షాల మూలంగా సీజనల్ వ్యాధులు ప్రభాలించకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. ప్రభుత్వ వైద్యుల యొక్క సూచనలు, సలహాలతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. చిన్న పిల్లలకు ఇంటి నుండి బయటకు పంపించారాదని తెలిపారు. గ్రామలలో కుంటలు, చెరువులు లోతుగా ఉండటం తో అలాంటి ప్రదేశాల వైపు వెళ్ళకూడదని తెలిపారు. ఈ క్రింది కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వాలని కోరారు.

1) కంట్రోల్ రూమ్ ఫోన్ నం: 08464293099
2) తహసీల్దార్: 9491036924
3)మండల గిర్దవార్: 9441570567

## భారీ వర్షాలతో ప్రజలు జాగ్రత్తలు పాటించాలి -: ఎమ్మెల్యే కాంతారావు

**మద్నూర్ /సెప్టెంబర్ 01 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**



రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు నియోజక వర్గం ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు భారీ వర్షాల సమయంలో ప్రతి ఒక్కరూ వీలైనంతవరకు ఇంట్లోనేఉండాలని,అ త్యవసరమైతేనే బయటకు వెళ్ళాలని గత రెండు,మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయని,మరో రెండు రోజులు వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ వారు తెలియజేశారు..వర్షాల వల్ల తడిసిన కరెంటు స్తంభాలు,విద్యుత్ తీగలు,ఇనుప స్తంభాలు తాకకుండా జాగ్రత్తగా ఉండండి.ఇంట్లో విద్యుత్ పరికరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..ముఖ్యంగా పిల్లలు,వృద్దులు బయటకు రాకుండా చూసుకోవాలి..రైతులు పొలాల్లో విద్యుత్ స్తంభాలు,తీగలకు దూరంగా ఉండండి.ఉదృతంగా ప్రవహిస్తున్న కాలువలు చెరువుల వద్దకు వెళ్లకండి..శిథిలావస్థలో ఉన్న ఇళ్ళలో ఉండే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి.డ్రైనేజీ కాలువలు వాగులు వంకల వద్దకు ప్రజలు వెళ్ళకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

## సహాయక చర్యలు, పునరావాస ఏర్పాట్లలో అలసత్వం వద్దు

**ముంపు ప్రాంతాల్లో ప్రాణ, ఆస్థి నష్టం జరగకుండా అప్రమత్తతతో పనిచేయాలి**

**అధికార యంత్రాంగం సకాలంలో స్పందించాలి**

**ముంపుపై సమక్షించి అధికారులకు పలు సూచనలు చేసిన కొత్తగూడెం ఎమ్మెల్యే: కూనంనేని సాంబశివరావు**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ సెప్టెంబర్.01/ అక్షరం న్యూస్**
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు, వరదలకు నిర్వాసితులుగా మారుతున్న ప్రజలకు సహాయక చర్యలు అందించడంలో, పునరావాస ఏర్పాట్లలో ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది అలసత్వం వహించొద్దని, అప్రమత్తతతోనే జరిగే నష్టాన్ని నివారించవచ్చని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసేందుకు హైదరాబాద్ వెళ్లిన అయన అక్కడినుంచి జిల్లా ఉన్నతాధికారులతో ముంపు సమస్యపై పలు సూచనలు చేశారు. పోలిసు, రెవిన్యూ, విద్యుత్, మున్సిపల్, వైద్య, పంచాయతిరాజ్ శాఖల జిల్లా అధికారులతోపాటు నియోజకవర్గ పరిధిలోని మండలస్థాయి అధికారులతో మాట్లాడారు. ముంపు ప్రాంతాల్లో ప్రాణ, ఆస్థి నష్టం జరగకుండా అప్రమత్తతతో పనిచేయాలని, సకాలంలో స్పందించి తగిన చర్యలు చేపడితేనే జరిగే నష్టాన్ని నివారించవచ్చని సూచించారు. పోలిసు, విద్యుత్, వైద్య శాఖా, మున్సిపల్, పంచాయతి రాజ్ శాఖలు క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. వ్యాధులు ప్రబలకుండా వైద్యశాఖ చర్యలు తీసుకోవాలని, విద్యుత్ పునరుద్దరణకు ఆ శాఖా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్వాసితులుగా మరిన్ని కుటుంబాలని పునరావాస కేంద్రాలకు తరలించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాటు చేయాలనీ, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరిస్థితిని అదులుపుకు తీసుకోవడం ద్వారా ప్రజలకు భరోసా కల్పించాలని కోరారు.

## 6 న కాచనపల్లి లో జిల్లా జానియర్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ ...

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 1 (అక్షరంన్యూస్)**
భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 6 వ తేది ఉదయం 9 గంటల కు జిల్లా జానియర్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ పోటిలు, ట్రైబల్ వెల్ఫేరె ఆశ్రమ హై స్కూలు గర్ల్స్ గ్రౌండ్స్ , కాచనపల్లి, గుండాల మండలంలో నిర్వహిస్తామని భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె .మహిధర్ తెలిపారు. ఈ ఎంపికల, 14 ,16 ,18 మరియు 20 సంవత్సరాలా లోపు బాలబాలికలకు 60 మీటర్లు ,100 మీటర్లు,200 మీటర్లు,400 మీటర్లు,600 మీటర్లు,800 మీటర్లు పరుగు పందెం ,లాంగ్ జంపు ,షాట్ పుట్ అంశాలలో పోటిలు ఉంటాయని ,విజేతలకు మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికెట్లు బహుకరిస్తామని ,ఈ పోటిలలో ప్రతిభ చూపినవారిని 19 వ తేదీ ఉస్మానియా యూనివర్సిటీ స్టేడియం ,హైదరాబాద్ లో జరుగు రాష్ట్ర జానియర్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ పోటీలకు పంపుతామని తెలిపారు. కావున జిల్లా లోని అథ్లెట్లు ఈ నెల 6 న ఉదయం 8 గంటల కు కాచనపల్లి లో అథ్లెటిక్ కోచ్ జె.నాగరాజు కు రిపోర్టు చేయలని, వివరాలకు జిల్లా అథ్లెటిక్ కోచ్ పి .నాగేందర్ ను 8328616737 సంప్రదించాలి అని తెలిపారు.

## భారీ వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-ఎస్సై జి అశోక్ రెడ్డి





**ఓదెల పెద్దపల్లి /సెప్టెంబర్ -01(అక్షరం న్యూస్ )**
గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పొత్కపల్లి ఎస్ఐ జి అశోక్ రెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా ఎస్ఐ అశోక్ రెడ్డి గూడెం మల్యాల మధ్య ఉన్న నక్కల ఒరే నీటి ప్రవాహాన్ని స్థానికులతో కలిసి పరిశీలించారు అనంతరం జమ్మికుంట నుండి కాల్వ శ్రీరాంపూర్ వెళ్లే ప్రయాణికులకు పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా ఎస్సై అశోక్ రెడ్డి మాట్లాడుతూ బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుందని గత రెండు రోజులుగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయని ఇంకా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అవసరమైతేనే తప్ప బయటకి రాకూడదని అదేవిధంగా మరియు మానేరు పరివాహక గ్రామాలు గుండ్ల పల్లె మడక కనగర్తి పొత్కపల్లి రూప్ నారాయణపేట ఇందుర్తి గుంపుల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు అత్యవసరమైతేనే తప్ప బయటకు వెళ్లకూడదని అదేవిధంగా పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు అదేవిధంగా గ్రామాలలో శిథిలవస్థలో ఉన్న ఇళ్లల్లో ఎవరు నివాసం ఉండరాదు అన్నారు మానేరు పరివాహక. ప్రాంతాల్లో నీటిలోకి ఎవరు వెళ్లొద్దని తెలిపారు. మత్స్యకారులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వర్షం కారణంగా విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లకు షార్ట్ సర్క్యూట్ వచ్చే అవకాశం ఉన్నందున వాటికి దగ్గరగా మనుషులు వెళ్లొద్దని, పశువులను కూడా వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరైనా ఆపదలో ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్ కు, అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేస్తే సహాయాన్ని అందిస్తారని,పోలీసులకి సహకరించాలన్నారు. చెరువులకు, కుంటలకు దూరంగా ఉండాలని తెలిపారు కరెంటు మోటార్ల కాడికి పోయే రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా ప్రమాదం సంభవిస్తే హెల్ప్ లైన్ హెల్ప్ లైన్ కు ఫోన్ చేయాలని సూచించారు అదేవిధంగా తడిసిన చేతులతో ఇళ్లల్లో స్విచ్ బోర్డులు ముట్టుకో రాదని విద్యుత్ స్తంభాలను తాకరాదని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## పంట కాలవలు తలపిస్తున్న వైరా మున్సిపాలిటీ రోడ్లు ..

**వైరా డ్రెయినేజీలకు మోక్షం ఎప్పుడు ..వర్షాకాలంలో విష జ్వరాలకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం .**

**సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్...**





**ఖమ్మం /వైరా సెప్టెంబర్ 1 (అక్షరంన్యూస్)**
వైరా మున్సిపాలిటీగా మారినప్పటి నుంచి పేరుకు మున్సిపాలిటీ తప్ప అదనంగా అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిన నిధులు శూన్యమని, కానీ మున్సిపాలిటీ పేరుతో అన్ని రకాల పన్నులు పెరిగాయని, అన్ని వర్గాల ప్రజలపై అదనపు భారం పడిందని, ప్రజల ఆరోగ్యం గురించి ప్రభుత్వం పేపర్ ప్రకటనలు తప్ప ఎటువంటి ప్రయోజనం లేదని, "గుడ్డి ఎద్దు చేలో పడ్డట్లు" చందంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిధులు ప్రకటనలు చేస్తున్నారని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ విమర్శించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వైరా మున్సిపాలిటీలో జలమయం అయిన పలు ప్రాంతాలను ఆదివారం సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సుంకర సుధాకర్ మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వలన వరద నిటితో వైరా రోడ్లు పంట కాలువలను తలపిస్తున్నాయని, మురికి నీరు చాలా ఇండ్లలోకి చేరిందని, వర్షాకాలంలో విష జ్వరాలకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు. గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు వర్షాకాలం సీజన్లో ప్రారంభానికి ముందుగానే ప్రభుత్వం నిధులు కేటాయించి, వాటి పరిధిలో ఏ ఏ అవసరాలు అతి ముఖ్యమో వాటి ప్రాధాన్యత ప్రకారం స్థానిక పాలకవర్గం చేయాల్సిన పని ప్రతిదానికీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిధులు కేటాయిస్తున్నారని, దీనివలన ఆ నిధులు దేనికి కెటాయిచారో ఆ పనులు చేయటంతో తక్షణ అవసరాలు తీరిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రాబోయే కాలంలో వైరా మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ తో డ్రైనేజీ సిస్టమ్ ఏర్పాటు చేసి వరదల భారీ నుండి ప్రజలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సభ్యులు కొంగర సుధాకర్, మాడపాటి మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో భారీ వర్షం... జలమయం అవుతున్న రోడ్లు బ్రిడ్జిలు



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో రామగుండం గోదావరిఖని ఎన్టిపిసి ప్రాంతం జలమయమైంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఫైవ్ ఇంక్లైన్ బ్రిడ్జి పూర్తిగా జలమయమై వాహనాల రాకపోకలకు అంతరయం కలిగింది. రెండవ ఇంక్లైన్ కు వెళ్లే బ్రిడ్జి సైతం నీటితో నిండిపోయింది. అంతేకాకుండా శ్రీనగర్ కాలనీ ఇందిరమ్మ కాలనీ పీకే రామయ్య కాలనీలో వరదలు కాలువలు పొంగి రోడ్లపై నీరు ప్రవహిస్తుంది. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ఎన్టిపిసి నుంచి రామకృష్ణ థియేటర్ వరకు అక్కడి నుంచి మేడిపల్లి వరకు వెళ్లే ప్రధాన కాలువ పొంగి పొర్లుతోంది. మొత్తానికి అనేక ప్రాంతాల్లో వర్షాలకు రోడ్లన్నీ బృందమయమయ్యాయి. సింగరేణి బొగ్గు గనుల్లో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగింది. ఓసిపి గనుల్లో పనులు నిలిచిపోతున్నాయి. విధులకు వెళ్లే కార్మికుల డ్యూటీలకు వెళ్లలేకపోతున్నారు.

## దశదిన కర్మ కార్యక్రమలో పాల్గొని బాధితుని పరామర్శించిన... డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 1 (అక్షరంన్యూస్)**
కామేపల్లి మండలం బండిపాడు గ్రామానికి చెందిన నాయిని నాగేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆదివారం జరిగిన వారి దశదిన కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారికి నేనున్నానంటూ మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో నాయిని వెంకటనారాయణ, పుల్లయ్య, పరిమిశెట్టి సాంబయ్య కొప్పుల వెంకన్న, ఓరుగంటి యుగంధర్, చిన్నబోయిన వీరబాబు, ఓరుగంటి సైదులు కోటంరాజు ఉబ్బని నాగార్జున గుగులోతు రవి, మేకల మల్లికార్జునరావు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన తహసీల్దారును సన్మానించిన కుమార్ గౌడ్



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) సెప్టెంబర్ 01:**
రఘునాథపల్లి తహసిల్దార్ గా పదవి విరమణ పొందిన పురం యుగేందర్ ను మాజీ ఎంపీపీ వై.కుమార్ గౌడ్ శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా వై, కుమార్ గౌడ్ మాట్లాడుతూ మండలంలో తహసిల్దార్ గాఆయన చేసిన సేవలను కొనియాడారు, మండల ప్రజలకు ఆయన చేసిన సేవలు మరువలేమని ఆయన అన్నారు కార్యక్రమంలో బండి కుమార్, నూనెముంతలయాకస్వామిగౌడ్, బాల్నే లక్ష్మయ్య, రంగు రాజు, ముప్పిడి సాంబ తదితరులు

## భారీ వర్షాల నేపథ్యంలో దారి మళ్లింపు

**ఎల్లారెడ్డి పట్టణ ఎస్ఐ: బొజ్జ మహేష్**



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్1/అక్షరంన్యూస్:**
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనప్రభావంతోశనివారంసాయత్రం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వ ర్షానికి మండలంలోనివాగులువంకలు పొం గిపొర్లుతన్నాయి దీంతో ఎల్లారెడ్డి మండల పరిధిలోనితిమ్మారెడ్డి మార్గమధ్యంలోఉన్న కళ్యాణివాగురోడ్డుపైనుండి ప్రమాదకరంగా ప్రవహిస్తుంది విషయం తెలుసుకున్న ఎల్లా రెడ్డి పట్టణఎస్సై బొజ్జ మహేష్ వెంటనే త మ సిబ్బందితో అక్కడికి చేరుకొని ప్రమాద కరంగా ప్రవహిస్తున్న వాగునీటిని పరిశీలిం చి వాహనదారులు ప్రజలు వాగు దాటకుం డా కంచె ఏర్పాటు చేశారు రెండు వైపుల నుండి ప్రజలు వాహనదారులుఎట్టి పరిస్థి తిలో వాగు దాటేందుకు ప్రయత్నించవద్దని సూచించారు తిమ్మారెడ్డి తిమ్మారెడ్డి తాండ వెల్లుట్ల వెలుట్లపేట గ్రామాలకు వెళ్లేవాళ్లు అన్నాసాగర్ గ్రామం మీదుగావెళ్లాలని సూ చించారు ఎస్సై వెంట ఏఎస్ ఐ అబ్దుల్ ముజీబ్ సిద్ధిఖి కానిస్టేబుళ్ళు ప్రేమ్ సింగ్ అంజయ్యఅశోక్ గౌడ్ తదితరులుఉన్నారు

## వరద బాధితులకు పులిహోరా ప్యాకెట్ల పంపిణీ..సిపిఎం ఖమ్మం జిల్లా కమిటి



**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 1 (అక్షరంన్యూస్)**
ఖమ్మంలో గత 3 రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు నిరాశ్రయుల్కెన బాధితులకు వంకాయలపాటి వెంకయ్య చౌదరి (వివిసి) ట్రస్ట్ మరియు సిపిఎం ఆధ్వర్యంలో వివిసి మేనేజర్లు వెంకన్న, కిరణ్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావులు నగరంలోని ముస్తాఫానగర్, రోడ్ నెం.10లో వరద బాధితులకు పులిహోర పొట్లాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ వివిసి ట్రస్ట్ గత అనేక సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందుందని, నేడు నగరంలో సుమారు 1000 మంది వరద బాధితులకు పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేయడం అభినందించదగిన విషయమని అన్నారు. గతంలో కరోనా సమయంలో కూడా రోగులకు ఉచిత వైద్యం అందించడం, మందులు పంపిణీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్‌లో కూడా వివిసి ఇలాంటి సామాజిక సేవలు ఇంకా కొనసాగించి ప్రజలకు సేవ చేయాలని కోరుతూ ట్రస్ట్ చైర్మన్ వంకాయలపాటి రాజేంద్రప్రసాద్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రం, జిల్లా కమిటి సభ్యులు ఎం.ఎ.జబ్బార్, బండారు రమేష్, దొంగల తిరుపతిరావు, ఎస్.కె.బషీరుద్దీన్, నాయకులు వై.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - బిఆర్ఎస్ యువనాయకులు కార్తీక్ రెడ్డి

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 01 / అక్షరం న్యూస్ :**



భారీగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బి. ఆర్. ఎస్ పార్టీ ఇంచార్జ్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పటోళ్ల కార్తీక్ రెడ్డి సూచించారు. ఇటీవల కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వాగులు, వంకలు, చెరువులు నిండి పలు గ్రామాలకు చెరువులు నుంచి వాగుల ద్వారా భారీగా నీరు వచ్చి చేరుతుందన్నారు. చెరువులు, కల్వర్టుల వద్ద ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అంతేకాకుండా పురాతన భవనాలలో నివసించేవారు సురక్షిత ప్రాంతాలను ఆశ్రయించాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ల పట్ల రైతులు జాగ్రత్తగా ఉండి విద్యుత్ ప్రమాదాలను అరికట్టాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే డయల్ 100 కు కాల్ చేయాలని మున్సిపల్, రెవెన్యూ, పోలీసు, మండల సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటారని వివరించారు.

## సంఘటన స్థలాన్ని పరిశీలించిన... ఎమ్మెల్యే విజయ్



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 1 అక్షరం న్యూస్ :**
మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి కారోబారి మీర్జాంపేట గ్రామంలో విధులు ముగించుకొని కాల్వ శ్రీరాంపూర్ కు వస్తుండగా మార్గమధ్యలో కొత్తపల్లి గ్రామ శివారులో చెప్యాల పవన్ నక్కల వాగులో పడి గల్లంతు కాగా విషయం తెలుసుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆదివారం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. గల్లంతైన చెప్యాలా పవన్ కోసం రెస్క్యూ టీం ద్వారా గాలింపులు చేపట్టేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం కాల్వ శ్రీరాంపూర్ లోని పవన్ ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పవన్ నక్కల వాగులో గల్లంత కావడం బాధాకరమని పవన్ కుటుంబానికి అండగా ఉండి అన్ని రకాలుగా ఆదుకుంటానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.నంతరం రాష్ట్రంలో మరియు పెద్దపల్లి నియొకవర్గంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అవసమైతే తప్ప బయటికి రాకూడదని శిధిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉంటున్న ప్రజలు పునరావాస కేంద్రాలలోకి వె%జ%ళ్ళాలని వాటికి తగిన చర్యలు అధికారులు తీసుకోవాలని సూచనలు చేశారు. అలాగే వీది దీపాల స్థంబాల పట్ల, విద్యుత్ స్విచ్ బొడ్ల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పెద్దపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి గంగయ్య , మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పోలీసు యంత్రాంగం ఉన్నారు.

## నేడు విద్యాసంస్థలకు సెలవు ...



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 1 (అక్షరంన్యూస్)**
భారీ వర్షాల నేపథ్యంలో నేడు (సోమవారం) జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు యాజమాన్య విద్యాసంస్థలకు జిల్లాలో నెలకొన్న తుఫాను, భారీ వర్ష పరిస్థితుల దృష్ట్యా (సోమవారం) సెలవు ప్రకటించినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎల్ఎండి ని పరిశీలించిన మంత్రి పొన్నం...

**కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 01 (అక్షరం న్యూస్)**





రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.ఆదివారం తిమ్మాపూర్ మండలం లోయర్ మానేరు డ్యామ్ ను ఎమ్మెల్యే లు కవ్వంపల్లి సత్యనారాయణ, మెడిపెల్లి సత్యం, కలెక్టర్ పమేల సత్పతి, ఇతర అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు.గత కొంత కాలంగా చెరువులు, కుంటలు నిండలేదని ఆందోళన పడుతున్న నేపథ్యంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు నిండుతున్నాయని పేర్కొన్నారు. ఇల్లంతకుంట మండలం లో తదితర ప్రాంతాల్లో రోడ్ల మీద నుంచి వరద పోవడం వల్ల రవాణా అగిపోయిందని అన్నారు.ఎల్ఎండి ప్రాజెక్టులోకి ఇన్ ఫ్లో మొదలైందని, ఎల్ఎండి లో 24 టీఎంసీ లకు ప్రస్తుతం 14 టిఎంసిలు ఉన్నాయన్నారు.ఎల్ఎండి కి మోయ తుమ్మెద వాగు, మూల వాగు నుంచి వరద వస్తుందని పేర్కొన్నారు.మిడ్ మానేరు కు ఎల్లంపల్లి నుంచి రోజువారీగా ఇప్పటికే నీటి విడుదల జరుగుతుందని తెలిపారు.మిడ్ మానేరు, లోయర్ మానేరు, రంగ నాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ వరకు ప్రాజెక్టుల్లో నీళ్లు నింపుకునే విధంగా వర్షాలు పడ్డాయని అన్నారు.అటు కిందికి కోదాడ వరకు నీళ్ళు అందించవచ్చని పేర్కొన్నారు.కరీంనగర్ తో పాటు ఇతర మున్సిపాలిటీ లలో, లోతట్టు ప్రాంతాల్లో నీళ్ళు ఇళ్లల్లోకి వచ్చిన పరిస్థితి ఎక్కడా లేదని, అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నామని అన్నారు.అందరూ అధికారులు క్షేత్ర స్థాయిలో కేంద్రాల్లో నిరంతరం పని చేస్తున్నారని అన్నారు. హైదరాబాద్ ఇంచార్జి మంత్రిగా అక్కడ అధికారులతో మాట్లాడనని, ఎక్కడ ఇబ్బంధి లేదని పేర్కొన్నారు.హిమాయత్ సాగర్,ఉస్మాన్ సాగర్ ప్రాజెక్టు లలో లెవెల్స్ నిండే పరిస్థితి ఉందని అన్నారు. కాళేశ్వరం లో టెక్నికల్ కమిటీ ఇచ్చిన రిపోర్ట్ ప్రకారమే నీటి నిల్వ కొనసాగుతుందని పేర్కొన్నారు.ఎల్లంపల్లి నుంచి ప్రతి చుక్క ఉపయోగించుకునే విధంగా ప్రాజెక్ట్ లలోకి పంపిస్తామని అన్నారు.శ్రీరామ్ సాగర్ లో ప్రస్తుతం 64 టీఎంసీలు ఉన్నాయని,పూర్తి స్థాయి నిండగానే వరద కాలువ ద్వారా నీళ్ళు విడుదల జరుగుతుందని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. రాబోయే కాలంలో వ్యవసాయం ఇబ్బందులు ఉండవని ప్రతిపక్షాలు వ్యవసాయానికి ఇబ్బందులు ఉండవద్దని కోరుకోవాలని అన్నారు. వర్షాల, ప్రాజెక్టులు, వ్యవసాయం పేరు మీద రాజకీయాలు చేయద్దని పేర్కొన్నారు. హైదరాబాద్ లో 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద సిబ్బంది అప్రమత్తం గా ఉన్నారని అన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఎక్కడికక్కడ మా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు. రోడ్లపై వరద వెళ్తుంటే ద్విచక్ర వాహనాలకు కూడా అనుమతి ఇవ్వకూడదని అన్నారు.

## ట్రాక్టర్ ఎక్కి ప్రయాణించి వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన..

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
మీనవోలు నుంచి పెద్ద గోపారం వరకు ట్రాక్టర్
ఎక్కి వరద ఉధృతిని పరిశీలించిన...
డిప్యూటీ సీఎం
వాగులో గల్లంతై మృతి చెందిన సాంబశివరావు కుటుంబాన్ని
పరామర్శించిన డిప్యూటీ సీఎం..



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 1 (అక్షరంన్యూస్)**
అత్యంత కఠిన పరిస్థితుల మధ్య ట్రాక్టర్ ఎక్కి ప్రయాణించి ఎర్రుపాలెం మండలం లోని వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదివారం రాత్రి పర్యవేక్షించారు.మీనవోలు- పెద్ద గోపవరం గ్రామాల మధ్యన కట్టలేరు పొంగి పొర్లి రోడ్డు పైన వరద నీరు ప్రవహించడంతో మీనవోలు హనుమంతుని వాగు వద్ద ట్రాక్టర్ ఎక్కి పెద్ద గోపవరం వైపు వెళ్లి డిప్యూటీ సీఎం పరిస్థితిని సమీక్షించారు. శనివారం వాగులో గల్లంతై మృతి చెందిన భవానిపురం గ్రామానికి చెందిన మలిశెట్టి సాంబశివరావు కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సంతాపం సానుభూతిని తెలిపారు. పెద్ద గోపారం భీమవరం, భవానిపురం లో పరిస్థితులను సమీక్షించారు. ఆ తరువాత అయ్యవారి గూడెం కు చేరుకొని ఇటీవల హైదరాబాద్ లో మృతి చెందిన మొండ్రు ప్రశాంత్ కుటుంబాన్ని పరామర్శించారు.

## భారీ వర్షాల నేపథ్యంలో... ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పలు గ్రామాల్లో రోడ్ల పైకి నీరు, రాకపోకలకు తీవ్ర అంతరాయం
తిమ్మాపూర్ తహసిల్దార్ విజయ్ కుమార్



**కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 01 (అక్షరం న్యూస్)**
ఎడతెరపు లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల తిమ్మాపూర్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ విజయ్ కుమార్ కోరారు.ఆదివారం ఇందిరానగర్ నుండి మన్నెంపల్లి వెళ్ళే దారిలో గల కుంటను తహశీల్దార్ విజయ్ కుమార్, ఎంపిడిఓ విజయ్ కుమార్, పరిశీలించి మత్తడి నీరు రోడ్డు కల్వర్టు మీదుగా ప్రవహిస్తున్నందున రోడ్డు ఎవరు దాటకుండా తాత్కాలికంగా రోడ్డుకు ఇరు వైపులా ముళ్ళ కంచె మరియు తాడు కట్టి రాకపోకలు నిలిపేశారు.మన్నెంపల్లి గ్రామమునకు చెందిన సిర్ర లక్ష్మి ఇల్లు పాక్షికంగా దెబ్బ తిన్నది. గ్రామపంచాయతీలో పునరావసం కేంద్రం ఏర్పాటు చేసి ఆహారం అందించారు.ప్రస్తుతం ఇంకా రెండు రోజులు వర్షాభావం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎవరు కూడా అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని, విద్యుత్ స్తంభాలు విద్యుత్ తీగలు చేతులతో తాకకూడదని చెరువులు కుంటలు నిండుతున్నందున పిల్లలను బయటకి పంపకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని కోరడమైనది. అలాగే రేపు కలెక్టర్ కార్యాలయం, కరీంనగర్ లో జరిగే ప్రజావాణి కార్యక్రమం వర్షాల నేపథ్యంలో వాయిదా పడినందున ప్రజలు గమనించాలని అన్నారు.వారి వెంట నాయబ్ తహశీల్దార్ లక్ష్మణ్, గిర్దావార్ అక్బర్, మన్నెంపల్లి మాజీ సర్పంచ్ మేడి అంజయ్య పాల్గొన్నారు.

# పొంగిపొర్లుతున్న చెరువులు కుంటలు

## జలమయమైన లోతట్టు ప్రాంతాలు

మండల కేంద్రంలో హైవేకి వచ్చి చేరిన వర్షపు నీరువాహనాలకు రాకపోకలకు అంతరాయం
ట్రాఫిక్ ను క్లియర్ చేసిన పోలీసులు





**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) సెప్టెంబర్ 01 :**
గత రెండు రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాలకు మండలంలో కోడూరు, గబ్బెట్ట,కంచనపల్లి, మండెలగూడెం గ్రామాల చెరువులు మత్తడి పోస్తున్నాయి.పలు గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారి కాలనీ వాసులు ఇబ్బందులు పడ్డారు, బానాజీపేట గ్రామ శివారులోని కల్వర్టు తెగిపోగా కోడూరు పెద్ద చెరువు మత్తడి పోయడంతో కోడూరు నుండి పాలకుర్తికి వెళ్లే రోడ్డుపై నీరు రావడంతో రాకపోకలు నిలిచి ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. మండల కేంద్రంలోని ఆర్ వి ఎస్ కాంప్లెక్స్ వద్ద హైదరాబాద్- వరంగల్ జాతీయ రహదారి పై వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారుల రాకపోకలకు అంతరాయం ఏర్పడి భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది,దింతో విషయం తెలుసుకున్న జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై నరేష్ యాదవ్ తో కలిసి సంఘటన స్థలానికిచేరుకొని ఎస్కలేటర్ సహాయంతో హైవే రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ను తొలగించి నీటిని మల్లించారు. దింతో గంటకు పైగా వాహనాల రాకపోకులకు అంతరాయం ఏర్పడింది.సంఘటన స్థలానికి డీసీపీ రాజమహేంద్ర నాయక్ చేరుకొని వర్షాన్ని సహితం లెక్కచేయకుండా ట్రాఫిక్ క్లియర్ చేసిన స్థానిక సీఐ,ఎస్ఐలను డిసీపీ అభినందించారు.అనం తరం డీసీపీ మాట్లారుతూ బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి ప్రభావంతో వాయుగుండం ఏర్పడి భారీ వర్షాలు పడుతున్నం దున అత్యవసర పనుల మీద మాత్రమే ప్రజలు ఇండ్ల నుండి బయటికి వెళ్లాలని సూచించారు. భారీ వర్షం కారణంగా హైవే పై నీరు నిలిచి వాహనాలకు అంతరాయం కలిగిన ప్రాంతాన్ని జనగామ ఆడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ సైతం సందర్శించారు

# భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...!



## వేములవాడ పట్టణంలో వరద ఉధృతిని పరిశీలించిన ప్రభుత్వ విప్. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, సెప్టెంబరు – 01 (అక్షరం న్యూస్):**

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వేములవాడ నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు..ఆదివారం వేములవాడ పట్టణంలోని మూలవాగు ఉధృతంగా ప్రవహించడంతో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ బతుకమ్మ తేప్ప వద్ద వరద ఉధృతిని ఏఎస్పి శేషాద్రిని రెడ్డి తో కలిసి పరిశీలించారు..తిప్పపూర్ లో వర్షాల ఇల్లు కూలిపోయిన గసికంటి ఎల్లవ్వ ను ఇల్లును పరిశీలించి తక్షణ సహాయం అందజేశారు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.. అనంతరం బేడ బుడగ జంగాల వెళ్లి పరిశీలించి నీట మునిగిన వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సిందిగా, వెంటనే వారికి నిత్యవసర సరుకులు అందజేయవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.. వారు మాట్లాడుతు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, కరెంటు స్థంభాలను, వైర్లను, విద్యుత్ పరికరాలను తాకరాదని సూచించారు. చెరువులు, కుంటల వద్దకు ప్రజలు వెళ్ళద్దని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.పురాతన ఇళ్లలో ఉన్నవారు సురక్షితమైన ఇంట్లోకి తరలి వెళ్ళాలన్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం నిన్నటి రోజు నుంచే ఆయా జిల్లాల కలెక్టర్లకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. వరద ఉధృతిని ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులు పర్యవేక్షిస్తున్నారు..లోతట్టు ప్రాంతాల కాలనీవాసులు అప్రమత్తంగా ఉండాలి.. నీట మునిగిన బుడగ జంగాల కాలనీ వాసులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తా..బుడగ జంగాల కాలనీలో నిరాశ్రయులైన వారికి కోనయ్య పల్లి లో తాత్కాలిక పునరావస కేంద్రం ఏర్పాటు చేశారు..ప్రజలంతా మొత్తంగా ఉంటూ ప్రభుత్వం ఇచ్చే హెచ్చరికలను ఆలోచన సూచనలు పాటించాలని పేర్కొన్నారు...వాగులు,ఒర్రెలు ఉద్రిక్తంగా ప్రవహిస్తున్నాయి,వాటిని దాటే ప్రయత్నంలో ప్రాణాలకు ప్రమాదం ఉంది,కావున వాటిని దాటా కూడా ఉండాలని విజ్ఞప్తి..చెరువులు,కుంటలు నిండి అలుగులు దునుకుతున్న తరుణంలో చేపల వేటకు వెళ్లే వారు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలి..గతంలో ఇలాంటి చర్యలు అందించారో దానికంటే మెరుగైన సేవలు అందిస్తూ ప్రభుత్వం ముందుకు పోతుంది.. వరద ప్రభావిత ప్రాంతాలను పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారులను నియమించాం..నియోజకవర్గ ప్రజల ఏదైనా అత్యవసర పరిస్థితులు, ఘటనలు,వాగులు తెగిన వివిధ సమస్యలపై పోలీసు,రెవెన్యూ శాఖ అధికారులకు మరియు గ్రామాల్లో ఉన్న స్థానిక అధికారులకు ప్రజలు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు...



## జలదిగ్బంధంలో గార్ల...
## భారీ వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి...

### ప్రభుత్వ సూచనలను పాటించాలి...అధికారులు మండల కేంద్రంలో ఉండే పర్యవేక్షించాలి...
### పిఎసిఎస్ చైర్మన్ వద్దమూడి దుర్గాప్రసాద్...





**మహబూబాబాద్/గార్ల/సెప్టెంబర్1/అక్షరం న్యూస్...**

ఎడతెరప లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గార్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిఎసిఎస్ చైర్మన్ వద్దమూడి ముడి దుర్గాప్రసాద్ ఓ ప్రకటనలో కోరారు. మండలాధికారులు స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ నిబంధనలను పాటించాలి అన్నారు. వర్షాలకు వాగులు వంకలు చెరువులు నిండి వాగుల ద్వారా భారీగా నీరు వచ్చే ప్రమాదం ఉన్నదని, ప్రజలు చెరువులు కల్వర్టు (బ్రిడ్జి)ల వద్ద అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంత ప్రజలు , పురాతనమైన శిథిలమైన భవనాలలో నివసించే వారు సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లాలని కోరారు. విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లు ముట్టుకోవద్దనిరైతులు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. గ్రామాలలో వర్షాల వల్ల ఎక్కడైనా ఏమైనా అనుకొని ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉంటే వెంటనే 100 నెంబర్ కు ఫోన్ చేయాలని. సమాచారాన్ని స్థానిక పోలీస్, రెవెన్యూ ,విద్యుత్ అధికారులకు, మండల పాలన అధికారులకు, కార్యదర్శులకు గ్రామపంచాయతీ సిబ్బందికి ఇవ్వాలని కోరారు.

## వాగులో కొట్టుకపోతున్న యువకుడిని కాపాడిన ఎస్సై కుశ కుమార్

### రెవెన్యూ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ జనగం పాపారావు అభినందించిన. అధికారులు

**మహబూబాబాద్ జిల్లా/కొత్త గూడ/ సెప్టెంబర్ 1 (అక్షరం న్యూస్)**



మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల సమీపంలోని గుంజేడుతోగు వాగులో గత రాత్రి చుంచ శివ అనే యువకుడు వాగు దాటుతూ ప్రమాదవశాత్తు కొట్టుకపోగా కాపాడిన. కొత్తగూడ పోలీసులు .. తాసిల్దార్ సిబ్బంది గంగారం మండలం గంగారాం గ్రామానికి చెందిన ముగ్గురు నర్సంపేట నుండి బైక్ పై వస్తుండగా కొత్తగూడ మండల కేంద్రం గాంధీనగరం సమీపంలోని గుంజేడుతోగు ను దాటుతుండగా వాగు ఉదృతకు శివ అనే యువకుడు వాగులో కొట్టుకుపోయాడు మిగిలిన ఇద్దరు బండిని వెనకకు తీసుకువెళ్లి చీకటిలో వెతికారు ఈ విషయం తెలుసుకున్న కొత్తగూడ రెవెన్యూ కార్యాలయం సిబ్బంది పోలీసులు సిబ్బంది వాగువద్దకు చేరుకున్నారు వాగు కు కొద్ది దూరంలో చెట్టును పట్టుకొని ఉన్న శివను గమనించిన పోలీసులు తాడుతో కాపాడడానికి ప్రయత్నించారు తాడు వరద తాకిడికి అక్కడికి చేరుకోలేకపోవడంతో రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ జనగం పాపారావు ఈత కొట్టుకుంటే వెళ్లి శివకు తాడు కట్టి బయటికి తీసుకొచ్చారు. రాత్రి ధైర్యసహసాలు చేసి ప్రాణాలు కాపాడిన జనగం పాపారావును తహశీల్దార్ రమాదేవి ఎస్సై కుశ కుమార్ అభినందించారు

## ఉత్తమబ్లడ్ డొనేషన్ మోటివేటర్ అవార్డు అందుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు: జమీల్ అహ్మద్



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 1/అక్షరంన్యూస్:**

తలసేమియా సికిల్ సెల్ సొ సైటీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో తలసే మియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శి బిరాలను ఏర్పాటు చేసి వారి ప్రాణాలను కాపాడిన కామారెడ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైష్ ఫెడరేషన్(ఐవిఎఫ్) ల కు ఉత్తమ మోటివేటర్ మరియు రక్తదాత లఅవార్డులను అందజేశారు ఆదివారం హై దరాబాద్ లోని శివరాంపల్లిలోగల తల సే మియా సికిల్ సెల్ సొసైటీలో ఏర్పాటు చే సినకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డా క్టర్ సంగీతపాఠక్ అపూర్వ గోష్ కోటపాటి రత్నావళిలు హాజరయ్యారు. ఈసందర్భంగా రక్తదానాన్ని ప్రోత్సహించి రక్తదాన శిబిరాల నువిజయవంతంగా నిర్వహిస్తూఎందరో త లసేమియాచిన్నారుల జీవితాలలో వెలుగులునింపినరక్తదాతలుడాక్టర్ బాలుడాక్టర్ వే దప్రకాష్ ప్రభుత్వ ఉపాధ్యాయులుజమీల్ అహ్మద్ పర్శవెంకటరమణ డాక్టర్ పుట్లఅ నిల్ కుమార్ గంపప్రసాద్ లను ఉత్తమరక్త దాత మోటివేటర్ అవార్డులను అందజేశా రుఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్ట ర్ బాలుమాట్లాడుతూ తలసేమియావ్యాధి తోబాధపడుతున్నచిన్నారులకోసం3500యూనిట్లరక్తాన్ని అందజేసి ఇండియాబుక్ ఆఫ్ రికార్డ్ నమోదుకావడంజరిగిందని తె లిపారు భారతదేశంలోనే మొట్ట మొదటి స్వచ్ఛంద సేవాసంస్థగా కామారెడ్డి రక్తదాతల సమూహంఇంటర్నేషనల్ వైష్ ఫెడరే షన్ కి గుర్తింపురావడం జరిగిందని అన్నా రు తలసేమియావ్యాధితో బాధపడే చిన్నా రుల కోసంభవిష్యత్తులో మరిన్ని రక్తదాన శిబిరాలనునిర్వహించివారిప్రాణాలను కా పాడడానికి కృషి చేస్తామనిఅన్నారు రక్తదా నానికి ముందుకు వచ్చినరక్తదాతల కుఎం తగానో సహకరిస్తున్న మీడియా ప్రతి నిధు లకు ఆయనకృతజ్ఞతలు తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి

**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 1 అక్షరం న్యూస్ ప్రతినిధి**



చందానగర్ డివిజన్ ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో చందానగర్ డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీ, జవహర్ నగర రోడ్లపై ప్రవహిస్తున్న వరద నీటిని డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి కాలనీలో పర్యటించి, పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జి.ఎచ్.ఎం.సి మాన్ సున్ సిబ్బందితో కలసి రెడ్డి కాలనీ, కైలాష్ నగర్ కల్వర్టు, ఫ్రెండ్స్ కాలనీ, దీప్తి శ్రీ నగర్ కాలనీ లలో పరిస్థితులను సమీక్షిస్తూ అవసరమైన చోట రోడ్లపై నిలిచిన వరద నీటిని క్లియర్ చేయాలని, డ్రైనేజీ వ్యవస్థను శుభ్రం చేసి వరద నీరు పోయే విధంగా చేయాలని సిబ్బందిని కోరారు. జి.ఎచ్.ఎం.సి లో ఉన్న అన్ని విభాగాల అధికారులతో సమన్వయంతో డివిజన్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని వారు అధికారులను కోరారు. అస్నా తుఫాన్ ప్రభావం మనకి కూడా ఎక్కువగా ఉంది కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అత్యవసరం అయితే తప్ప ఇంట్లోనుండి బయటకు రావొద్దని కోరారు. అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. రోగాలు ప్రబలకుండా ముఖ్యంగా పిల్లలు పరిశుభ్రమైన నీరు, ఆహారం తీసుకునే విధంగా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేసారు. డివిజన్ ప్రజలు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఏదైనా అత్యవసరం ఉంటే మా కార్యాలయం 9885356677 నంబర్లకు ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ సంతోష్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో వరద ప్రభావిత ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ప్రభుత్వ విప్..!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, సెప్టెంబర్ – 01 (అక్షరం న్యూస్):**

మేన్నటి నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో వేములవాడ పట్టణంలోని పలు లోతట్టు ప్రాంతాల ప్రజలు.. వరద నీటితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పట్టణంలోని పలు ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. వరద నీటితో ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్నారు.ఆయన వెంట వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి, పట్టణ సీఐ వీర ప్రసాద్, పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ముకికి కూపంలో లింగంపల్లి రైల్వే బ్రిడ్జి

### – వానొస్తే రాకపోకలు బంద్

**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 1 అక్షరం న్యూస్ ప్రతినిధి**

శేరిలింగంపల్లిలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి శేరిలింగంపల్లి రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిండుకుండను తలపిస్తుంది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకి శేరిలింగంపల్లి తడిసి ముద్దయ్యింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు లింగంపల్లి రైల్వే బ్రిడ్జి కిందకు భారీగా వరద నీరు చేరింది. దీంతో లింగంపల్లి నుంచి గచ్చిబౌలికి వెళ్లే వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. బ్రిడ్జి కింద నుంచి వెళ్లే వాహనాలను అధికారులు దారి మళ్లించారు. బ్రిడ్జి కిందనుంచి ఎవరూ వెళ్లకుండా.. బారికేడ్లు ఏర్పాటు చేశారు. బ్రిడ్జి కింద ఉన్న డ్రైనేజీ పొంగిపొర్లుతుండటంతో.. ఇరువైపుల నుంచి ఎవరినీ రానివ్వకుండ .అధికారులు ఇక చేసేదేమి లేక నల్లగండ్ల ఫ్లై ఓవర్ నుంచి వాహనాలను మళ్లిస్తున్నారు. డ్రైనీజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం వల్లనే రైల్వే బ్రిడ్జి కిందలు వరద నీరు చేరిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏటా వర్షాకాలంలో ఇదే పరిస్థితి కనిపిస్తోందని చెబుతున్నారు. బ్రిడ్జి కిందకు వరద నీరు చేరకుండా శాశ్వత పరిష్కారం చూపించాలని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా వారు పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. సమస్య శాశ్వత పరిష్కార దిశగా ఆలోచించకపోవడం శోచనీయమని అక్కడి ప్రాంత ప్రజలు, వాహనదారులు వాపోయారు.








## గంగారం మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎస్సై రవికుమార్

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం /సెప్టెంబర్ 1(అక్షరం న్యూస్)**

గంగారం మండల కేంద్రము లోని రానున్న రెండు రోజులు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. కాబట్టి గంగారం మండల ప్రజల అప్రమత్తంగాఉండాలి,అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని,తడిచిన చేతులతో కరెంట్ స్విచ్ బోర్డులను,కరెంట్ స్తంబాలను తాకవద్దు ఇనుప తీగల మీద బట్టలు వేయాకుడదు రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో పొంగి పొర్లుతున్న చెరువులను వాగులను చూడటానికి బయటికి వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని, సెల్ఫీల పేరిట ప్రమాదం కొని తెచ్చుకోవద్దని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు.

# అంతటా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

**-డిప్యూటీ సీఎం, మంత్రి పొంగులేటి, సీ.ఎస్..**

**-వీ.సీ ద్వారా కలెక్టర్లు, సీ.పీలు, ఎస్పీలతో సమీక్ష..**




**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/సెప్టెంబర్ 01/అక్షరం న్యూస్ :**
రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అంతటా అప్రమత్తంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. ఆదివారం వారు డీ.జీ.పీ డాక్టర్ జితేందర్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్ లు, పోలీస్ కమిషనర్ లు, ఎస్పీలతో వరద ప్రభావిత పరిస్థితులను సమీక్షించారు. ఒక్కో జిల్లా వారీగా ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ, చేపడుతున్న సహాయక చర్యల గురించి ఆరా తీశారు. మరో రెండు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ఎక్కడ కూడా ప్రాణనష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచాలన్నారు. అధికారులు అందరూ క్షేత్రస్థాయిలోనే ఉంటూ ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించాలని, భారీ వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టేంతవరకు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడైనా ప్రజలు జలదిగ్బంధంలో చిక్కుకుంటే తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని, అవసరమైన పక్షంలో రాష్ట్రం నుండి సహాయక బృందాలు పంపిస్తామని పేర్కొన్నారు. అయితే, ఎన్డీఆర్ఎఫ్ బృందాల వచ్చే వరకు వేచి చూడకుండా, పోలీసులు, ఫైర్ సిబ్బంది సేవలను వినియోగిస్తూ ప్రాణనష్టం వాటిల్లకుండా చూడాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 ప్లాటూన్ల పోలీస్ బలగాలు అందుబాటులో ఉన్నాయని సూచించారు. చేపల వేటకు, ఈత సరదా కోసం చెరువులు, కుంటలు, రిజర్వాయర్ల వద్దకు ఎవరూ వెళ్లకుండా పోలీస్, రెవెన్యూ సిబ్బందిచే నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వర్షాల వల్ల ఎలాంటి పరిస్థితి ఉత్పన్నమైనా, సమర్ధవంతంగా ఎదుర్కొనేలా అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని సమాయత్తం చేయాలన్నారు. ప్రస్తుత సమయంలో ఎవరు కూడా సెలవుల్లో వెళ్లకుండా, పూర్తి అప్రమత్తతో విధులు నిర్వర్తించేలా చూడాలన్నారు. వర్ష ప్రభావిత జిల్లాలలో పాఠశాలలకు సెలవు ప్రకటించాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాస చర్యలు చేపట్టాలన్నారు. లో లెవల్ వంతెనలు, కాజ్ వే లపై నుండి నీరు ప్రవహిస్తున్న మార్గాల గుండా వాహనాల రాకపోకలను నిషేధిస్తూ, ఇతర ప్రాంతాల మీదుగా దారి మళ్లించాలని సూచించారు. చెరువులు, కుంటలు, వాగులు తెగిపోకుండా ముందస్తు అప్రమత్తతో కూడిన చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు కలుషితం కాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ వరద పరిస్థితిని సమర్ధవంతంగా ఎదుర్కోవాలని హితవు పలికారు. లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు, చెరువుల వద్ద ప్రత్యేకంగా భద్రతా చర్యలు చేపట్టాలని అన్నారు. వర్షాల వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని, ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం సమర్ధవంతంగా పని చేయాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ మణుగూరు బూర్గంపాడు, భద్రాచలం ప్రాంతాలలో వరద ముంపు కు గురి అయిన ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, వారికి భోజన సదుపాయాలు, వైద్య సదుపాయం, ఏర్పాటు చేయాలన్నారు. అలాగే జిల్లా పంచాయతీ అధికారి తమ సిబ్బందిచే పారిశుద్ధ్య పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, మిషన్ భగీరథ సిబ్బంది ప్రజలకు మంచినీటి కొరత లేకుండా తగిన ఏర్పాటు చేయాలని, ఎన్పీడీసీఎల్ సిబ్బంది నిరంతర కరెంటు సరఫరా అయ్యేటట్లు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

## మనిషి చేరుకునే గమ్యము అక్షరమే....!

**కవిత రచన :- మారుపాక కృష్ణ(త్రిపుర సుందరి)**

**కవిత సేకరణ :- అక్షరం తెలుగు దినపత్రిక - ఇంచార్జ్ తాటిపల్లి నరసింహస్వామి.**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, సెప్టెంబర్ - 01 (అక్షరం న్యూస్):**



కాలము వాలిపోతున్నావైపు
కాగితముపై రాసిన పదాలు
గుంపులు గుంపులుగా వాలుతున్నాయి....
బావాలు రంగులపక్షులై
ఎక్కడెక్కడో తిరుగుతూ
గడిచిన గతములోంచి
రేపటి గమ్యములోకి వెళుతున్నాయి......
చిత్తము చిరుదీపాలు వెలిగించుకుంటుంది
నిన్నకురిసిన వర్షపుతడిలో
పూలురాల్చిన పుప్పొడి వనాలు
మట్టికి మాటలు చెపుతూనేఉన్నాయి.....
వెచ్చని వెలుగులు యేకొండల వెనుక కొలనులో దాగున్నయో
విచ్చని మలుపులు యేవీధి మూలల్లో మునకలు వేస్తున్నయో
విహరించే రెక్కలకు హద్దులులేవు....
పయనించే బాషలన్నీ
అక్షరాలలోంచి ఉద్భవించినవే
పట్టముకట్టుకొని నలుదిశలను వికసింపచేసినవే....
లోకమంత వికాసముతో
విజ్ఞనా వీచికలతో
వికసిత నయనాల కమలాల తరగలతో
అడుగును కదిలిస్తూనేఉంది....
అక్షరము పరిమళమై మనిషినీ నిద్రలేపుతుంది......
ప్రచండుని కిరణాలుతాకి
విశ్వము తేజోమయమవుతుంది
వేల క్రోధచండికలను తాగి
అక్షరము ఎర్రనీ అరుణోదయమౌతుంది.....
మనిషికి ఉదయలింక మిగిలేఉన్నవి
మనుగడకు జెండాలింక పోరాడుతున్నవి....
చైతన్యము ఎక్కడోపుట్టదు
అది రక్తములోని జ్వాలల్లోనే ఉంటుంది
కదిలించి పరుగెత్తించే కర్రతాకగానే
విరుచుకుపడే కెరటమై నిద్రలేస్తుంది....
బుర్రలో ఎన్నీప్రశ్నలు పుట్టిన
బుద్ధిగా ఆలోచించేది విజ్ఞనామే
దారి మరిన్నిదారులుగా చీలిపోయిన
మనిషి చెరుకునే గమ్యము అక్షరమే....

## వేములవాడలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, సెప్టెంబర్ - 01 (అక్షరం న్యూస్):** భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు వేములవాడ పట్టణంతో పాటు సమీపంలోని లోతట్టు ప్రాంతాలను, లో-లెవల్ కల్వర్టులను పరిశీలించిన వేములవాడ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డిమున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి, తహసీల్దార్ మహేష్ కుమార్, పట్టణ సీఐ వీర ప్రసాద్ లతో కలసి పట్టణంలోని బుడగ జంగాల కాలనీ, సవురాల కాలనీ, గంజివాగు, మల్లారం రోడ్డులోని లో-లెవల్ కల్వర్ట్ తదితర లోతట్టు ప్రాంతాలను పరిశీలించి స్థానికులకు పలు సూచనలు చేసిన ఏ.ఎస్పీ మూడు రోజులపాటు వర్షాలు ఉన్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు, ముఖ్యంగా బుడగ జంగాల కాలనీవాసులు చాలా అప్రమత్తంగా ఉండాలని, వరద ప్రవాహం పెరిగితే స్థానికులను ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపిన ఏ.ఎస్పీస్థానికులు ఎవరు ఆందోళన చెందవద్దని, ఇక్కడి పరిస్థితులపై జిల్లా కలెక్టర్, ఎస్పీలకు, ఇతర ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు సామాచారం అందిస్తున్నామని, ప్రజలు ఎవరు అధైర్యపడవద్దంటూ భరోసాభారీ వర్షాల నేపథ్యంలో అనవసరంగా ప్రజలేవరు బయటకు రావద్దని, అత్యవసర పరిస్థితుల్లో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్ 939868240 కి లేదా డయల్ 100కి ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచన.

## సహాయక చర్యలు, పునరావాస ఏర్పాట్లలో అలసత్వం వద్దు

**-ముంపు ప్రాంతాల్లో ప్రాణ, ఆస్థి నష్టం జరగకుండా అప్రమత్తతతో పనిచేయాలి..**

**-అధికార యంత్రాంగం సకాలంలో స్పందించాలి..**

**-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు..**

**-ముంపుపై సమక్షించి అధికారులకు పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే....**



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/సెప్టెంబర్01/ అక్షరం న్యూస్ :**
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు, వరదలకు నిర్వాసితులుగా మారుతున్న ప్రజలకు సహాయక చర్యలు అందించడంలో, పునరావాస ఏర్పాట్లలో ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది అలసత్వం వహించొద్దని, అప్రమత్తతతోనే జరిగే నష్టాన్ని నివారించవచ్చని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసేందుకు హైదరాబాద్ వెళ్లిన అయన అక్కడినుంచి జిల్లా ఉన్నతాధికారులతో ముంపు సమస్యపై పలు సూచనలు చేశారు. పొలిసు, రెవిన్యూ, విద్యుత్, మున్సిపల్, వైద్య, పంచాయతిరాజ్ శాఖల జిల్లా అధికారులతోపాటు నియోజకవర్గ పరిధిలోని మండలస్థాయి అధికారులతో మాట్లాడారు. ముంపు ప్రాంతాల్లో ప్రాణ, ఆస్థి నష్టం జరగకుండా అప్రమత్తతతో పనిచేయాలని, సకాలంలో స్పందించి తగిన చర్యలు చేపడితేనే జరిగే నష్టాన్ని నివారించవచ్చని సూచించారు. పొలిసు, విద్యుత్, వైద్య శాఖా, మున్సిపల్, పంచాయతి రాజ్ శాఖలు క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. వ్యాధులు ప్రబలకుండా వైద్యశాఖ చర్యలు తీసుకోవాలని, విద్యుత్ పునరుద్దరణకు ఆ శాఖా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్వాసితులుగా మరిన్ని కుటుంబాలని పునరావాస కేంద్రాలకు తరలించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాటు చేయాలనీ, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరిస్థితిని అదులుపుకు తీసుకోవడం ద్వారా ప్రజలకు భరోసా కల్పించాలని కోరారు.

## ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించిన మంచిర్యాల డీసీపీ



**జ్యోతి నగర్ సెప్టెంబరు 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్** మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., ఆదివారం ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించి అక్కడ బందోబస్తు చర్యలు మరియు ప్రస్తుత నీటి ప్రవాహం వివరాలు ప్రాజెక్ట్ వివరాలు గురించి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుండి దిగువకు 1.44 లక్షల క్యూ సెక్ ల వాటర్ విడుదల చేయడం జరుగుతుంది. కావున దిగువ ఉన్న ప్రతి ఒక్కరు కూడా అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్ అధికారులకు సూచించారు. పొంగుతున్న వాగులు, నిండి ఉన్న చెరువు వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, నీటి ప్రవాహం ఉన్న వంతెనలు, రోడ్ల వద్ద రాకపోకలు నిలిపి వేయాలని ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, వరద నీరు వచ్చే లోతట్టు ప్రాంతాలలోని గ్రామాలను గుర్తించి అవసరమైన మేర ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని తెలిపారు.డీసీపీ గారి వెంట హాజీపూర్ ఎస్ఐ గోపతి సురేష్ గారుఉన్నారు.

## ప్రజలు, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

**-పునరావాస కేంద్రాల్లో ఎలాంటి లోటు రావద్దు.. -మణుగూరులో ముంపు ప్రాంతాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్..**




**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/సెప్టెంబర్01/అక్షరం న్యూస్ :**
బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం దృష్ట్యా జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయని ఈ నేపథ్యంలో ప్రజలు,అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో మణుగూరులో వరద ముంపుకు గురైన ప్రాంతాలను ఆయన జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి ఆదివారం ఉదయం పరిశీలించారు. అనేక లోతట్టు ప్రాంతాల్లో మోకాల్లోతు భారీ వరద నీటిలో నడిచి మరీ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఊహించిన దానికంటే భారీ వర్షపాతం నమోదయిందని దానివల్ల లోతట్టు ప్రాంతాల్లో భారీగా వరద పోటెత్తిందని అన్నారు. శనివారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి మణుగూరు పట్టణంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయని,ముంపు ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టారని చెప్పారు. గర్భిణీ స్త్రీలకు ఇబ్బందులు కలగకుండా వారిని ముందే సురక్షిత ప్రాంతాలకు తరలించామని, అదే విధంగా 130 మంది చిన్నారులను ఆశ్రమ పాఠశాలలోని పునరావాస కేంద్రంలో ఉంచామని చెప్పారు. వీరందరికీ ఆహారంతో పాటు ఇతర తినుబండారాలను అందిస్తున్నామని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప ముంపు ప్రాంతాల్లో ఉండే వారు బయటకు రావద్దని సూచించారు. చెరువులు, వాగులు పొంగుతున్నాయని వ్యక్తులు ఎవరు కూడా సాహసించి రహదారులపై ప్రవహించే వరద ప్రవాహాన్ని దాటే ప్రయత్నం చేయొద్దు అన్నారు. వరదలు తగ్గిన తర్వాత అంటువ్యాధులు ప్రభులే అవకాశం ఉన్నందున గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ సిబ్బంది పారిశుద్ధ కార్యక్రమాలను వెంటనే చేపట్టాలని సూచించారు. కాచి వడపోసిన నీటిని మాత్రమే ప్రజలు తాగాలని, నిల్వ ఉన్న ఆహార పదార్థాలను తినకుండా వేడి పదార్థాలను మాత్రమే స్వీకరించాలని చెప్పారు. సింగరేణి, డిఆర్డిఏ,మున్సిపల్, రెవిన్యూ,ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి మణుగూరులో వరద సమస్యకు గల కారణాలను నివారించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంట మణుగూరు డిఎస్పి, తహసిల్దార్ ,స్థానిక అధికారులు ఉన్నారు..

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-అత్యవసరమైతే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలు పొందండి ...**

**-అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు... - ఎస్పీ రోహిత్ రాజు ...**



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/సెప్టెంబర్ 01/అక్షరం న్యూస్**
ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు,వాగులు,వంకలు,చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది.కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు సూచించారు.సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు.జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు,వాగులు,నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు.వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున 24ఐ7 అందుబాటులో ఉండేవిధంగా డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు.ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు.ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## ఖనిలో ఘనంగా నందమూరి బాలకృష్ణ స్వర్ణోత్సవ వేడుకలు..



**జ్యోతి నగర్,సెప్టెంబర్1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :**
నటసింహ నందమూరి బాలకృష్ణ గారు చిత్రపరిశ్రమల అడుగుపెట్టి 50 వసంతాలు పూర్తి అయినా సందర్భంగా ఆదివారం ఉదయం గోదావరిఖని దుర్గమ్మ ఆలయంలో యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షుడు జనగామ తిరుపతి ఆధ్వర్యంలో స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు దుర్గామాత ఆలయ పూజారి మనోహర్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నందమూరి బాలకృష్ణ అభిమానుల సమక్షం లో కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపు. ఈ సందర్భంగా నందమూరి ఫ్యాన్స్ అద్యక్షుడు జనగామ తిరుపతి మాట్లాడుతు నటసింహ నందమూరి బాలకృష్ణ గారు 1974 వ సంవత్సరం లో తాతమ్మకల అనే చిత్రంతో అడుగుపెట్టి 50 వసతాలు దిగ్విజయంగా పూర్తిచేసుకుని నేటికి యువ హీరోలతో పోటీ పడుతున్న అగ్ర హీరో అని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షుడు జనగామ తిరుపతి, నందమూరి అభిమాన సంగం నాయకులుమిల్కూరి శ్రీనివాస్, మద్రి ప్రకాష్ రెడ్డి, రాంపల్లి మనోహర శర్మ, తాళ్ళ శంకర్ , భుక్య నాగరాజు, జాగంటి మల్లేష్, కుమ్మరి నాగరాజు, సిగురు తిరుపతి, కనుకుల తిరుపతి, మహేందర్, వేణు తో పాటు నందమూరి బాలకృష్ణ అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు

## ఉత్తమ లఘు చిత్రంగా ఎంపికైన 'మతమా! మానవత్వమా?'
### హైదరాబాద్ లో అవార్డు అందుకున్న చిత్ర దర్శకుడు దామెర శంకర్, స్థానిక నటులు




**జ్యోతి నగర్ సెప్టెంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
వికేఆర్ ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ మీడియా ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్స్ లో శనివారం రాత్రి జరిగిన 'షార్ట్ ఫిలిం అండ్ ఫోక్ సాంగ్స్ అవార్డ్స్-2023' ఫంక్షన్ లో గోదావరిఖనికి చెందిన దర్శకులు దామెర శంకర్ దర్శకత్వం వహించి, నిర్మించిన 'మతమా! మానవత్వమా?' లఘు చిత్రం 'బెస్ట్ షార్ట్ ఫిలిం అవార్డు' గెలుచుకుంది. మతం కన్నా మానవత్వం మిన్న అనే కథాంశంతో స్వీయ రచన, దర్శకత్వంలో స్థానిక దర్శకులు దామెర శంకర్ ఈ లఘు చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రంలో ప్రముఖ నటులు మేజిక్ రాజా, రాపెల్లి కుమార్ పటేల్, గజెల్లి రాజలింగు, అందె సదానందం, దామెర రాజేష్ నటించారు. సాయి తేజ క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మించిన ఈ చిత్రానికి కెమెరామెన్ గా మెహబూబ్ వ్యవహరించగా అంజిబాబు మేకప్ ను సమకూర్చారు. నాలుగు నెలల క్రితం ఎస్.టి క్రియేషన్స్ యూట్యూబ్ ఛానల్ లో విడుదలైన ఈ చిత్రం ఇప్పటికే పలువురి ప్రశంసలు అందుకుంది. హైదరాబాద్ కు చెందిన వికేఆర్ ఎంటర్టైన్మెంట్స్ పోటీ నిర్వహించగా ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన లఘు చిత్రాలలో 'మతమా! మానవత్వమా?' చిత్రాన్ని ఉత్తమ లఘు చిత్రంగా ఎంపిక చేసి, శనివారం రాత్రి ప్రసాద్ ల్యాబ్స్ లో జరిగిన ఫంక్షన్ లో నిర్వాహకులు అతిధుల చేతుల మీదుగా చిత్ర దర్శకులు దామెర శంకర్, నటులు మేజిక్ రాజా, కుమార్ పటేల్, గజెల్లి రాజలింగుకు అవార్డును అందజేసి అభినందించారు. కాగా ఖని లఘు చిత్రం రాష్ట్రస్థాయిలో ఉత్తమ చిత్రంగా అవార్డు అందుకోవడం పట్ల స్థానిక కళాకారులు, నటులు హర్షం వ్యక్తం చేస్తూ.. చిత్ర దర్శకులు దామెర శంకర్, నటులను అభినందించారు.

## ఎన్సీపీ పార్టీలో విద్యార్థి నాయకుల చేరిక



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
గోదావరిఖని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో ఆదివారం వివిధ విద్యార్థి సంఘాల నాయకులు ఎన్సీపీ పార్టీలో సభ్యత్వం తీసుకున్నారు.. ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ముఖ్య అతిథి గా హాజరై "ఎస్.ఎఫ్.ఐ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ నాగుల శివకుమార్ కు, తన అనుచరులకు, విద్యార్థి నాయకులకు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఉన్న ఎన్సీపీ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోలివాడ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ "భవిష్యత్తులో ఎన్సీపీ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పార్టీగా ఎదుగుతుందని, విద్యార్థి నాయకులు ఎన్సీపీ పార్టీలో చేరడం శుభ సూచకం అని, విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నేషనల్ స్టూడెంట్స్ కాంగ్రెస్ లో కీలక భాద్యతలు అప్పగిస్తామని, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అలుపెరగని పోరాటం చేసి, విద్యార్థుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని, ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ ఆదేశాలతో ఈ జాయినింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని" అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు, మొలుగూరి మహేష్, అక్కపెల్లి చంద్రశేఖర్ ఆజాద్, కుమ్మరి నాగార్జున, బండ గోపిచంద్, సుందిళ్ల సూర్యమహదేవ్, నూనెటి పవన్, బొద్దుల వరుణ్, బదావత్ గురుదాస్ లతో పాటు అదిక సంఖ్యలో విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల కోరిక నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**ప్రజా సంక్షేమమే మా ధ్యేయం, ప్రజా అభివృద్ధి మా కార్యచరణ, ప్రజలకు పాలకులం కాదు సేవకులం- ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్**

**స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసి సంవత్సరానికి 1000 ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తీసుకుంటాం- ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్**




**జ్యోతి నగర్ సెప్టెంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం నియోజకవర్గ ప్రజలకు తాను ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తానని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ మరోసారి స్పష్టం చేశారు. తాను ప్రధానంగా ఇచ్చిన హామీ ఎనిమిది వందల మెగావాట్ల పవర్ స్టేషన్ తీసుకొచ్చే క్రమంలో విజయం సాధించానని అన్నారు. రామగుండం నియోజకవర్గం ఎవరు ఊహించని విధంగా అభివృద్ధిలోకి తీసుకురావడమే తన ప్రధాన లక్ష్యం అని అన్నారు.
లక్షణాన్ని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పవర్ మినిస్టర్ హెూదాలో ఏడుగురు శాసనసభ్యుల సహకారం మంత్రి శ్రీధర్ బాబు ప్రోత్సాహంతో ప్రభుత్వ సలహాదారు ఆర్కర వేణుగోపాల్ సహకారంతో 4లక్షల ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే లిచారిత్రాత్మక నిర్ణయాన్ని 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ విస్తరణను చేపట్టాలని ప్రకటించడంలి యావత్ రామగుండం నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట ఇవాళ కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకున్నదని గర్వంగా తెలియజేస్తున్నామని రామగుండం శాసనసభ్యుడు మక్కాన్సింగ్ అన్నారు. గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించి పలు విశేషాలు తెలియజేశారు గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రామగుండం పారిశ్రామిక ప్రాంతం మసక బారి పోయినదని గత బీఆర్ఎస్ హయాంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి ఒక కంపెనీ కాదు కదా కనీసం చిన్న కార్యాలయము కూడా ఏర్పాటు చేయబడలేదు అని మరి కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజా ప్రభుత్వం అని ప్రజా సంక్షేమం కోసమే గౌరవ ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి గార్లతో పాటు వివిధ శాఖల మంత్రులు కట్టుబడి ఉన్నారని, అదేవిధంగా 800 మెగావాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్ సాధనలో నాలుగు లక్షల ప్రజల కోరికను దృష్టిలో ఉంచుకొని పవర్ ప్లాంట్ ఏర్పాటును త్వరలోనే చేపడతామని తెలియజేసిన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అని అదేవిధంగా మంత్రి శ్రీధర్ బాబు కి పొన్నం ప్రభాకర్, విజయరమణారావు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎంపీ వంశీకృష్ణ, గడ్డం వినోద్, వివేక్ తో పాటు సింగరేణి సిఎండి బలరాం నాయక్ కలెక్టర్లు శ్రీ హర్ష, అరుణశ్రీ తదితరులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అని అన్నారు. అదేవిధంగా ఇంత పెద్ద ఎత్తున చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని చెప్పారు ఈ విలేకరుల సమావేశంలో మేయర్ అనిల్ కుమార్ మహంకాళి స్వామి బొంతల రాజేష్ కాల్వ లింగస్వామి పాత పెల్లి ఎల్లయ్య మారెల్లి రాజిరెడ్డి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి కూలిన ఇల్లు

**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 01**
(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని శనివారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పెద్ద కొమిర గ్రామంలో కొలిపాక మల్లమ్మ ఇల్లు కూలింది కూలిన సమయంలో ఆమె పక్కింట్లో నిద్రించింది భారీ శబ్దంతో గోడ కూడడంతో వెంటనే లేచి చూడడంతో ఇల్లు కూలిపోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేసింది వర్షానికి విలువైన వస్తువులు బియ్యం తడిసి ముద్దయినయని అధికారులు వెంటనే నిరుపేద కుటుంబమైన మాకు ఇల్లు మంజూరు చేసి మమ్ములను ఆదుకోవాలని వెంటనే ప్రభుత్వం ఆదుకొని తమ ఇంటికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరింది అదేవిధంగా కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు వంకలు చెరువులు కుంటలు పూర్తిస్థాయి వర్షపు నీటితో నిండి నిండుకుండలా చేరి ప్రమాద స్థాయి ప్రవశిస్తున్నాయి అదేవిధంగా గ్రామాల్లో లోతట్టు ప్రాంతంలో ఉన్న ఇళ్లలోకి నీరు



చేరి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు అటు పోలీస్ శాఖ వారు రెవిన్యూ అధికారులు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని అధికారులు పలు సూచనలు చేశారు

# సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

**సిపిఎస్ విమోచన దినోత్సవం సందర్బంగా వికారాబాద్మాలో మానవహారం నిర్వహించిన ఉద్యోగులు**

**టీజీఈ జెఏసి చైర్మన్,జిల్లా టీఎన్జీవోఎస్ అధ్యక్షులు ఎం.శివకుమార్**







**వికారాబాద్, సెప్టెంబర్ 01,అక్షరం న్యూస్ :**
ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని టీజీఈ జెఏసి చైర్మన్,జిల్లా టీఎన్జీవోఎస్ అధ్యక్షులు ఎం.శివకుమార్ అన్నారు.ఆదివారం వికారాబాద్ జిల్లాలో జిల్లా టీజెఈ (జాయింట్ యాక్షన్ కమిటీ)ఆధ్వర్యంలో సీపీఎస్ విమోచన దినోత్సవం సందర్భంగా వివిధ సంఘాలకు చెందిన ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు పెద్దఎత్తున నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా టీజీఈ జెఏసి చైర్మన్,జిల్లా టీఎన్జీవోఎస్ అధ్యక్షులు ఎం.శివకుమార్ మాట్లాడుతూ....సిపిఎస్ ని రద్దు చేసి ఓపిఎస్ ని పునరుద్ధరించాలని, ఈ సిపిఎస్ ఉద్యోగుల పాలిట శాపంగా మారిందని, ఈ సీపీఎస్ మహమ్మారి వల్ల ఉద్యోగుల కుటుంబాలు రోడ్డు పాలు అవుతున్నారని,చాలా మంది ఉద్యోగులు విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబానికి రెండు వేలు పెన్షన్ కూడా రావట్లేదు అని, ఎవరైనా ఉద్యోగి రిటైర్డ్ రూ.1500/,1300/ పెన్షన్ వస్తుందని కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సీపీ ఎస్ నీ ప్రభుత్వం వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దీనిపై వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా దీనిని ప్రస్తావించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి అజ్మత్ పాషా,అసోసియేట్ అధ్యక్షులు నర్సింలు, ట్రెజరర్ రమేష్ , వైస్ ప్రెసిడెంట్ హీరలాల్ కార్యవర్గ సభ్యుడు హాజి,నాయకులు రత్నం, వారి కార్యదర్శి, పిఆర్ టియు అధ్యక్షులు చంద్ర శేఖర్, నాల్గవతరగతి సంఘ వైస్ ప్రెసిడెంట్ బాలకృష్ణ ,పంచయత్ సెక్రటరీ సంఘం సభ్యులు మధుకర్ ,రాం విహార్ గెజిటెడ్ సంఘం అధ్యక్షులు, పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు, అటవీశాఖ సంఘం అధ్యక్షులు తదితర సంఘం నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
## - కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గట్టేపల్లి మహేందర్

**వికారాబాద్, సెప్టెంబర్ 01,అక్షరం న్యూస్ :**
రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ యువ నాయకులు గట్టేపల్లి మహేందర్ కోరారు. గత రెండు మూడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు రాష్ట్ర ప్రభుత్వం వికారాబాద్ జిల్లాను ఆరెంజ్ జోన్ లో ప్రకటించిందని జిల్లావ్యాప్తంగా వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయని ఈ నేపథ్యంలో పొంగిపొర్లుతున్న వాగులను దాటడం గాని, చేపల వేట కోసం చెరువుకి వెళ్లిన వారు గాని అప్రమత్తంగా ఉండాలన్నారు.కరెంటు స్తంభాలు దగ్గర, పాడుబడిన ఇళ్లలో ఉండకూడదని తెలిపారు అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని ప్రజలకు సూచించారు ఎక్కడైనా ప్రజలకు ఇబ్బంది కలిగితే కాంగ్రెస్ పార్టీ తరఫున సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.



# వరద నీటిలో చిక్కుకున్న బాలుడిని సురక్షిత ప్రాంతానికి తరలిస్తున్న..



## మణుగూరు ఎస్సై మేడాప్రసాద్..

**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 1 (అక్షరంన్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మేడాప్రసాద్ వరదలు కొట్టుకుపోతున్న బాలుడిని కాపాడి అందరి చేత శభాష్ అనిపించుకున్నాడు. ఆదివారం మణుగూరులో ఈ ఘటన చోటు చేసుకుంటున్నాది. ఆయన ఒక ఫోన్ కొడితే గజ ఈతగాలని పిలిపించవచ్చు. ఆయన ఆర్డర్ వేస్తే అతని కింద స్టాఫ్ ని పంపించవచ్చు. సమస్య తనదిగా భావించాడు అందుకే ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఐదున్నర అడుగుల ఎత్తుకు పైగా ప్రవహిస్తున్న వరద నీటిలోకి వెళ్లి లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ సందర్భంగా ఆయనకు అనేకమంది అభినందనలు తెలిపారు.

# భారీ వర్షాల కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**అధికారులంతా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి -పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు**

**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 01 అక్షరం న్యూస్**



గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు విజ్ఞప్తి చేశారు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని కరెంటు స్థంభాలను వైర్లను విద్యుత్ పరికరాలను తాకరాదని సూచించారు చెరువులు కుంటల వద్దకు సెల్ఫీల పేరిట వెళ్లి ప్రమాదం కొని తెచ్చుకోవద్దని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు పురాతన ఇళ్లలో ఉన్నవారు సురక్షితమైన ప్రాంతాలకు వెళ్ళాలని దానికి అవసరమైన చర్యలు అధికారులు భాధ్యత తీసుకువలని అన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు పెద్దపల్లి నియోజకవర్గం వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తోన్న నేపథ్యంలో అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే ఆదేశించారు మున్సిపల్ విద్యుత్ వైద్యారోగ్య రెవెన్యూ పోలీస్ శాఖల యంత్రాంగం మరింత చురుకుగా ఉండాలని అధికారులకు తెలిపారు

# రామగుండం నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**– మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్**

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



కుండపోతగా కురుస్తున్న అధిక వర్షాల పట్ల రామగుండం నియోజకవర్గం ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు . గత 24 గంటలుగా వర్షాలు అధికంగా కురుస్తున్నయని లోకట్టు ప్ర?ంతాల్లో వరదనీరు చేరే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు గెట్లు ఎత్తి వరద నీటిని గోదావరినదిలో వదలుతున్నరని గోదావరి పరిహాక ప్రాంతాల ప్రజలు జాగ్రత్త ఉండాలని, వరద నీటితో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని తెలిపారు.

# ఎస్ బి ఐ చైర్మన్ ఎన్నికైన శ్రీనివాసులు శెట్టికి శుభాకాంక్షలు తెలిపిన :దామోదర్ గుప్త



**పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 1 అక్షరం న్యూస్**

బ్యాంకింగ్ దిగ్గజమైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు నూతన చైర్మన్గా ఇటీవల నియమితులైన శ్రీ శ్రీనివాసులు శెట్టి కి బొంబాయిలోని ఎస్ బి ఐ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాన్ని అందించి, శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి గ్రూప్ చైర్మన్ యెర్రం విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, గంధె సుధాకర్, చార్టెడ్ అకౌంట్ రాజేష్ లు పాల్గొన్నారు.

# వర్షానికి కూలిన ఇల్లు తప్పిన ప్రాణ నష్టం



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ సెప్టెంబర్ 1 (అక్షరం న్యూస్)**

గంగారం మండలం లోని బాధిత కుటుంబానికి అదుకోని ప్రభుత్వం నుండి ఇల్లు మంజూరు చేయాలని వేడుకొలు మూడు రోజులనుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని కోమట్లగూడెం గ్రామానికి చెందిన పిడబోయిన బాలమ్మ బాధితురాలు చెందిన మట్టి గోడ ఇల్లు ఆదివారం ఉదయం కూలిపోయింది. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగాలేదని పెను ప్రమాదం నుండి బయట పడ్డారని బాధితులు తెలిపారు. ప్రభుత్వ అధికారులు గుర్తించి తనకు పరిహారం ఇప్పించి ఆదుకోవాలని బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి ఇల్లు మంజూరు చేయాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# అన్నారుగూడెం ఎస్సీ కాలనీలో శాశ్వత పరిష్కారం చేపట్టాలి..

**బిజెపి మండల అధ్యక్షులుఆపతి వెంకటరామారావు..**

**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 1 (అక్షరంన్యూస్)**





గత రాత్రి నిన్న కురిసినటువంటి భారీ వర్షాలకు అన్నారుగూడెం గ్రామంలోని ఎస్సీ కాలనీ అతలాకుతలమైనది కాలనీలో పర్యటించి నీట మునిగిన ఇండ్ల బాధితులను స్వయంగా పర్యవేక్షించిన బాజాప మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు బాధితులకు సహాయాన్ని అందించాలని చరవాణి తో తాసిల్దార్ కి ఎంపీడీవో తో మాట్లాడటం జరిగింది. ఎస్సీ కాలనీలో పలు కుటుంబాలు రాత్రులు తెల్లవారులు జాగారం చేసి మునిగిన నీటిలోనే వారు కూర్చొని తల్లి పిల్లలతో నరకయాతన పడటం జరిగినది గ్రామంలో ఎన్ఎస్పి కాలువ వెంబటి కల ఇసనపల్లి దాసు కొంగల ఇసాకు ఇసనపల్లి వంశీ ఇసన్నపల్లి గోవర్ధన్ ఇసనపల్లి హనుమయ్య గొడ్ల వెంకట్రత్నం కొంగల జకరయ్య గొడ్ల కమలమ్మ వీరు ఇండ్లు పూర్తిగా మునిగిపోయినాయి వీరే కాకుండా ఎస్సీ కాలనీ దాదాపు సగం ఇండ్లు రోడ్డు మునిగినాయి ఆ కాలువ వెంట మురుగునీటి పొవవడానికి సౌకర్యం లేక కాలనీ నీట మునిగిపోవడం జరిగినది ఈ కాలనీలో ఏ చిన్న వాన కురిసినప్పటికీ కూడా మురుగు నీటి సౌకర్యం కాలువలు లేక ఎక్కడ నీళ్ళు అక్కడే నిలిచి పోతున్నాయి ఎప్పుడు వర్షం వచ్చినా కూడా నీరు అక్కడే నిలిచి కొన్ని రోజుల వరకు వాటి అంతట అవి ఇంకిపోయే వరకు అలానే ఉంటున్నాయి అక్కడున్నటువంటి ఎస్సీ కాలనీ వాసులు పలు ఇబ్బందులు పడుతూ అంటురోగాలతో సతమతమవుతున్నారు తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి ఎస్సీ కాలనీనీ పర్యవేక్షించి ప్రజలకు అంటురోగాలు రాకుండా తగు చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ఈ కాలనీకి శాశ్వత ప్రతిపాదికన మురుగునీరు పోయేటట్లు ఎన్ఎస్పి కాలువ వెంట కాలువను ఏర్పాటు చేయాలి ప్రస్తుతం నీటితొ మునిగిపోయే ఇండ్ల బాధితులకు తక్షణ సహాయం చేయాలి వారిఅందరు కూడా పక్కా ఇండ్లు ఇవ్వాలని భాజాపా తల్లాడ మండల శాఖ డిమాండ్ చేస్తుంది ఈ పర్యటనలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు యువమోర్చా అధ్యక్షులు ఎల్లంకి సుధాకర్ స్థానికులు గొడ్ల రాంబాబు గొడ్ల బాబు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాఘవాపూర్ ప్రభుత్వ పాఠశాలలో వర్షపు నీరు నిల్వ లేకుండా శాశ్వత పరిష్కారం చేపట్టాలి

**పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 1 అక్షరం న్యూస్**



ప్రభుత్వ పాఠశాలలు ఆధునికీకరణ పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన ప్రభుత్వం,పాఠశాలలకు కొత్త రంగులు వేసి చేతులు దులుపుకున్నట్టుగా ఉంది, పెద్దపల్లి జిల్లా రాఘవాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో వర్షపునీరు తో చెరువును తలపించేలా ప్రభుత్వ పాఠశాలఉంది, ప్రతిసంవత్సరం పాఠశాల ఆవరణంలోకి నీరు వచ్చి చేరడం, విద్యార్థులు పాఠశాలకు వెళ్లే వీలు లేకుండా ఉంటుంది, సమస్య పరిష్కారంకోసం ప్రభుత్వం దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన కనీసం పిడికెడు మట్టి కూడా పోసే పరిస్థితిలో ప్రభుత్వం గానీ ప్రభుత్వ అధికారులు గానీ లేకపోవడం, విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి కనబడుతుంది, రాఘవాపూర్ గ్రామంలోమట్టిని అమ్ముకొని లక్షలు సంపాదించుకునే వారున్నారు అలాగే ప్రభుత్వ అవసరాలకు రాఘవాపూర్ మట్టిని వాడుకుంటున్నారు కానీ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఒక ట్రాక్టర్ మట్టి కూడా పోసే పరిస్థితుల్లో ప్రభుత్వం గానీ ప్రజా ప్రతినిధులు గాని లేకపోవడం సిగ్గుచేటుగా భావిస్తున్నాం ఎందుకంటే ఈరోజు ప్రభుత్వం అధికారంకు రాగానే ప్రభుత్వ పాఠశాలను ఆధునికరిస్తామని చెప్పి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది కానీ ప్రభుత్వ పాఠశాలలో కొత్త రంగులు మాత్రమే కనబడుతున్న తప్ప ఎక్కడ కూడా ఆధునికరణ కనిపిస్తలేదు ఆధునికరణ అంటే రంగులు వేయడమే కాదు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు వెళ్లడానికి వీలుండే విధంగా పాఠశాల మైదానంలో అయిన మట్టి పోయాలి ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రాఘవాపూర్ ప్రభుత్వ పాఠశాలలో మట్టిని పోసి వర్షపు నీరు నిల్వలేకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వని కోరుతున్నాం

# భారీ వర్షాల నేపథ్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూం ఏర్పాటు




**..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ -01 అక్షరం న్యూస్**

భారీ వర్షాల నేపథ్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 24 గంటల పాటు పని చేసే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో కురుస్తున్న అతి భారీ వర్షాల నేపథ్యంలో ఎక్కడైనా ఆపద, ఇతర ఇబ్బందులు వస్తే జిల్లా స్థాయిలో కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 599 5459 కు ఫోన్ చేయాలనీ, ఇది 24 గంటల పాటు పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు.

# సామాన్యుడి చేతిలో వజ్రాయుధం సమాచార హక్కు చట్టం

**-సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్క పౌరుడు తెలుసుకోవాలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : దేవులపల్లి కార్తీక్ రాజ్**

**- సమాచార హక్కు చట్టం నూతన జిల్లా కమిటీ ఎన్నిక ...**




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.01/ అక్షరం న్యూస్బీ సమాచార హక్కు చట్టం**

సామాన్యుడి చేతిలో వజ్రాయుధం లాంటిదని సమాచార హక్కు సాధన స్రవంతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవులపల్లి కార్తీక్ రాజ్ అన్నారు. ఆదివారం శ్రీకృష్ణ ఇన్ లో సమాచార హక్కు సాధన స్రవంతి జిల్లా నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగిందన్నారు. జిల్లా అధ్యక్షులుగా బండ శ్రీధర్ రెడ్డి ,జిల్లా జనరల్ సెక్రటరీగా మాడపాటి రేవంత్ చౌదరి ,జిల్లా ఉపాధ్యక్షులుగా వాసు మురళీమోహన్, ట్రెజరర్ గా గండ్ర జితేందర్ రెడ్డి, ఈసీ మెంబర్గా ఎండి.అంజాద్ పాషా లను నియమించినట్లు విలేకరుల సమావేశంలో కార్తీక్ రాజు వెల్లడించారు. అనంతం ఆయన మాట్లాడుతూ సామాన్య పౌరుడికి సమాచారం అందుబాటులో ఉండేందుకు భారత పార్లమెంట్లో ఈ చట్టాన్ని తీసుకొచ్చిందని, సమాచారాన్ని పొందే పౌరులకు సంబంధించిన నిబంధనలను నిర్దేశిస్తూ మునుపటి సమాచార స్వేచ్ఛ చట్టం 2002 స్థానం లోనే 2005లో సమాచార హక్కు చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. దేశంలో ఏ పౌరుడైన పబ్లిక్ అథారిటీ ప్రభుత్వ సంస్థ లేక రాష్ట్ర సంస్థల నుండి సమాచారాన్ని పొందవచ్చునని, ఈ సమాచారాన్ని త్వరితగతిన లేదా, 30 రోజుల్లోపు సమాధానం ఇవ్వాలని, దరఖాస్తుదారుడి జీవితానికి మరియు స్వేచ్ఛకు సంబంధించిన అంశం విషయంలో అయితే 48 గంటల్లోనే ఈ సమాచారాన్ని అందించాలని ఈ చట్టం చెప్తుందన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు సమాచార హక్కు చట్టం కోసం అవగాహన కలిగిస్తూ ప్రతి ఒక్కరికి ఈ చట్టం గురించి తెలిసేలా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రసన్నారెడ్డి, ఆదిత్య ,శరత్ దాస్, మోహిత్, శశివర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సీపీస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలి

**?యునైటెడ్ పెన్షన్స్ విధానం యావత్ ఉద్యోగ లోకాన్ని తీవ్ర అసంతృప్తికి గురి చేస్తోంది**

**?1957 నుండి ఉన్న పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలి తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యచరణ సమితి**

**తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యచరణ సమితి ఆధ్వర్యంలో కొత్తగూడెం లో నిరసన**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ సెప్టెంబర్.01/ అక్షరం న్యూస్**

సిపిఎస్ ను రద్దుచేసి ఓపి ఎస్ ను వెంటనే అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 01న పెన్షన్ విద్రోహ దినంని పురస్కరించుకుని , టిజి.ఈ.జేఏసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చైర్మన్ అమరనేని రామారావు, జనరల్ సెక్రటరీ సంగం వెంకట పుల్లయ్య అధ్యక్షతన ఉద్యోగ కార్మిక సంఘాలతో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. కొత్తగూడెం పాత బస్ డిపో నుండి బస్టాండ్ సెంటర్ లో గల అమర వీరుల స్తూపం వరకూ భారీ పాదయాత్ర ను నిర్వహించి, స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో మానవ హారం ఏర్పరచి ఉద్యోగుల ఆవేదనను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్ళే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ భాగస్వామ్య పక్షా లైన అనేక ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మిక సంఘాలు పాల్గొని మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్ధరిస్తామని అప్పటి ప్రతిపక్ష, నేటి అధికార పక్ష నాయకులు మరియు ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మీ సమస్యలను పరిష్క రిస్తామని చెప్పిన ఇప్పటి ఎన్డీఏ ప్రభుత్వం వెంటనే సమస్యను తీవ్రమైనదిగా పరిగణించి సీపీస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని ముక్త కంఠంతో డిమాండ్ చేస్తున్నామన్నారు. గత రెండు దశబ్దాలుగా ఎన్నో రకాల ఆందోళనలు, ఐక్య ఉద్యమాలు రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా అన్ని ఉద్యోగ సంఘాలు ఉద్యమాలు చేస్తున్నప్పటికి కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల ఆకాంక్షలకు వ్యతిరేకంగా, గాయం పై కారం చల్లిన విధంగా యునైటెడ్ పెన్షన్స్ విధానాన్ని తీసుకు రావడం యావత్ ఉద్యోగ లోకాన్ని తీవ్ర అసంతృప్తికి గురి చేసిందని, 2003 లో ఆటల్ బిహారీవాజపేయి ప్రధానిగా ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం లో పాత పెన్షన్ విధానాన్ని తీసివేసి సీపీయస్ అనే మహమ్మారి పెన్షన్ విధానాన్ని తీసుకు రావడం జరిగిందని, తదనంతరం ఏర్పడిన యూపీఏ ప్రభుత్వం లో వివిధ రాష్ట్రాలు 2004 సెప్టెంబరు 1 నుండి దానిని అమలు చేసి ఉద్యోగుల గుండెలు పగిలేలా చేశాయని, దాచుకున్న సొమ్ములో 60 శాతం ఇచ్చి మిగతా సొమ్ముతో పెన్షన్ ఇస్తామండం ప్రభుత్వ ఉద్యోగులను మభ్య పెట్టడమే అవుతుందని, ఉద్యోగులు జమ చేసిన డబ్బులను షేర్ మార్కెట్ లో పెట్టడం అంటే అటు కేంద్రం ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల సొమ్ముతో వ్యాపారం చేసినట్టే అవుతుందని, పదవీ విరమణ చేసిన తరువాత ఉద్యోగులకు ఎంత సొమ్ము వస్తుందనే విషయాన్ని కూడా ఉద్యోగులకు తెలియ నివ్వక పోవడం ఉద్యోగులపై చేస్తున్న దుర్మార్గం ఔతుందని , 1957 నుండి ఉన్న పాత పెన్షన్ విధానాన్ని కాదని 2003 లో ఎన్డీఏ ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకొని వస్తే 2013లో యుపిఎ ప్రభుత్వం దానిని చట్టం చేసి ఉద్యోగుల నడ్డి విరిచాయని, మరణించిన లేదా పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు నేటి రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే పథకాలైన వృద్ధాప్య, వితంతు , వికలాంగ పెన్షన్లు, అన్నీ సక్రమంగా ఉండి ఉద్యోగం చేయని నిరుద్యోగులకు ఇచ్చే నిరుద్యోగ భృతి కంటే కూడ తక్కువగా ఉండటం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ భాగస్వామ్య పక్షాలయిన ఉద్యోగ ఉపధ్యాయ, ఆచార్య, కార్మిక




, తదితర సంఘాల నుండి కంచర్ల సాయి భార్గవ్ చైతన్య, టీఎస్.యు.టీఎఫ్ రాష్ట్ర భాద్యులు రాజు, క్రిష్ణయ్య ,పీఆర్.టి.యు జిల్లా అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు , రవి ,సీపీయస్ సంగ బాధ్యులు, శ్రీనివాస్ రెడ్డి , చంద్ర శేఖర్ ,ట్రెస్సా బాధ్యులు పుల్లయ్య ,జూనియర్ కాలేజ్ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు జాస్తి రమేష్ బాబు , ఎఫ్.టీయు మోహన్ ,టిజి.ఎల్.ఏ 711 బాధ్యులు బీవీఆర్ ,టీటీఎఫ్ బాలకృష్ణ, ఎస్.టియుమంగీలాల్ , కిరణ్ ,వంశి , ఉషారాణి , విజయ లక్ష్మి , ఉషా, వందలాది ఉద్యోగ కార్మికులు పాల్గొన్నారు.

# చెరువులను తలపిస్తున్న తల్లాడ నారాయణపురం రహదారులు..

**ఇళ్లల్లోకి చేరిన వర్షపు నీరు..ఇబ్బందులు పడుతున్న ప్రజలు..**



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 1 (అక్షరంన్యూస్)**

గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో తల్లాడ నారాయణపురం రహదారులు చెరువులను తలపిస్తోంది. బస్టాండ్ ఎదురుగా నారాయణపురం వెళ్లే రోడ్డు మొత్తం వర్షపు నీటితో నిండిపోయింది. ఈ రహదారిలో వాహనాలు, ప్రజలు వెళ్లాలంటే అనేక అవస్థలు పడుతున్నారు. అంతేకాకుండా ఇళ్లల్లోకి నీరు చేరడంతో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారు. ఇళ్లల్లోకి వచ్చిన నీటిని తోడి బయట పారబోస్తున్నారు. అదేవిధంగా తల్లాడ మండల వ్యాప్తంగా వర్షాలు అధికంగా రావడంతో ప్రజలు నానా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో చెరువులు, ఏర్లు పొంగి పొర్లటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నారాయణపురంలో ఇళ్లల్లోకి నీరు చేరి ప్రజలు అవ్యవస్థలు పడ్డారు. సుమారు 10 కుటుంబాల వారు ఇళ్లల్లోకి నీరు చేరడంతో ఇబ్బందులు పడ్డారు. మండలంలోని బిల్లుపాడు రామచంద్రపురం మధ్యలో ఉన్న వాగు పొంగి ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందిగా మారింది అదేవిధంగా కేశవాపురం వెంకటాపురం మధ్యలో వాగురావడంతో ప్రజలు అష్ట కష్టాలు పడ్డారు. వీటితోపాటు తల్లాడ పట్టణం నుండి గొల్లగూడెం వెళ్లే రూట్ లో వాగులు రావడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మండలంలో తల్లాడ ఎస్సై కొండలరావు పలు గ్రామాల్లో పర్యటించి వరద ఉధృతి తెలుసుకొని పలు సౌకర్యాలు చేపట్టారు. అదేవిధంగా ఎంపీడీవో చంద్రమౌళి, తాసిల్దార్ రవికుమార్, ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి,ఈవో కృష్ణారావు తదితర మండల అధికారులు మండలంలో తిరిగి వరద ఉధృతిని అడిగి తెలుసుకున్నారు. కొన్ని గ్రామాల్లో ప్రజలను పురావాస కేంద్రాలకు తరలించి తగు ఏర్పాట్లు చేశారు. ఎడతెరిపి లేకుండా రెండు రోజులుగా వర్షం కురవటంతో ప్రజలు ఇబ్బందులు వర్ణనాతితంగా ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి సైడ్ డ్రైనేజీలు, కల్వర్టులను తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.










# భారీ వర్షాల దృష్ట్యా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**.. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**-చెరువులు, వాగుల పరిసర ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలిలిఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా పటిష్ట చర్యలు**

**అధికారులు ప్రతి చెరువులో నీటి నిల్వలు పర్యవేక్షించాలి -లోతట్టు ప్రాంతాలలో ప్రత్యేక చర్యలు చేపట్టాలి**

**అతి భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి**

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ -01 అక్షరం న్యూస్**




రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అతి భారీ వర్షాల దృష్ట్యా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అవసరమైన పునరావాసా చర్యలు పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆదివారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లా కలెక్టర్లతో అతి భారీ వర్షాలు దృష్ట్యా తీసుకుంటున్న చర్యలపై రివ్యూ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డీసీపీ ఎం చేతన ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్బంగా లిరాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,లి రాష్ట్రంలో రాబోయే 48 గంటల పాటు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపినందున అధికారులంతా అప్రమత్తతో, అందుబాటులో వుండాలని ఆదేశించారు.మున్సిపల్, పంచాయితి రాజ్ అధికారులు గ్రామ పరిధిలో పురాతన, శిథిల భవనాలు, గోడలు కూలే పరిస్థితులు ఉన్నట్లైతే, వాటిని గుర్తించి నివాసితులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. చెరువులు, వివిధ ప్రాజెక్టుల కాల్వలు నీటి నిల్వలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని చెరువులు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. జిల్లా అధికారులు, తహసీల్దార్, ఎంపీడీవో, ఎంపిఒ భారీ వర్షాల నేపథ్యంలో హెడ్ క్వార్టర్ లో ఉండి సమన్వయంతో పనులు చేయాలనీ, జిల్లా లో కంట్రోల్ రూంను ఏర్పాటు చేయాలని, ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో ఫోన్ నెంబర్లను విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. గ్రామాల్లోని లోతట్టు వంతెనల వద్ద నీటి ప్రవాహం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నీటి ప్రవహం అధికమై నట్లయితే దారులను మూసివేసి బారికేడ్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కల్గకుండా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ పునరుద్దరణ చర్యలు వేగవంతంగా చేపట్టాలని, విద్యుత్ వైర్లు తెగి పడిపోయి నట్లయితే వెంటనే మరమత్తులు చేయాలని ఆదేశించారు. భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని లోతట్టు ప్రాంతాలను గుర్తించి, అక్కడ ప్రజలను తరలించేందుకు సమీపంలో క్యాంపులు ఏర్పాటు చేసేందుకు వీలుగా సంసిద్దంగా ఉండాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రాణ, ఆస్థి, జంతు నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిస్థితి మెరుగు పడేవరకు చెరువుల, వాగుల వద్ద చేపలు పట్టడానికి, స్నానాలకు అనుమతించవద్దని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరపి వర్షాల దృశ్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జనగామ జిల్లా / రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) సెప్టెంబర్ 01:**

గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల దృశ్య ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా భారీ వర్షాలు నేపథ్యంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిసూచించారు.మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నందున అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దు అని తెలిపారు. గ్రామాలలో పాత ఇండ్లు, గుడిసెలు, శిథిలావస్థలో ఉండే నివాసలలో ఉండే ప్రజలు మరింతగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని, వాగుల వంకలు పొంగే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో అప్రమతంగా ఉండాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పోలీసులు, రెవెన్యూ, మరియు ఇరిగేషన్ శాఖ అధికారులతో ప్రస్తుత పరిస్థితులపై సమీక్షించారు. అలాగే.. వారిని ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా రైతులు వ్యవసాయ క్షేత్రంలో పనులకు వెళ్ళినప్పుడు విష సర్పాలు తో జాగ్రత్త వుండాలని, కాలనీలలో కరెంటు స్తంభాలను తాకవద్దు అని తెలిపారు

# గ్రామ పంచాయతీ సిబ్బంది గల్లంతు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 1 అక్షరం న్యూస్:**

మండలంలోని మల్యాల నుంచి మీర్జంపేట ( కొత్తపల్లి ) గ్రామానికి వెళ్లే మార్గంలో ఒర్రె ఉధృతంగా ప్రవహిస్తుంది. దాటే క్రమంలో చెప్యాల పవన్ మీర్జాంపేట గ్రామ పంచాయతీ కారోబర్,సూర్య అదే గ్రామ పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. వాగు దాటే క్రమంలో ఇద్దరు గల్లంతు కాగా ఒకరు సూర్య ఈత ఈదుకుంటూ ఒడ్డుకు వచ్చినట్లు స్థానికులు తెలిపారు. అలాగే పవన్ కు ఈత రాకపోవడంతో వల్ల వాగు ఉధృతికి కొట్టుకుపోయినట్లు స్థానికులు తెలిపారు. సంఘటన స్థలానికి పోలీస్ సిబ్బంది వచ్చి గల్లంతైన వ్యక్తి గురించి వెతుకుతున్నట్లు తెలిపారు. పవన్ సొంత గ్రామమైన శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని యువకులు వాగు వద్దకు చేరుకొని పవన్ కోసం గాలిస్తున్నట్లు స్థానికులు సమాచారం ఇచ్చారు.

# ఇందిరమ్మ కాలనీ వద్ద వరద ముంపు గురైన ప్రాంతాన్ని పరిశీలించిన డిప్యూటీ సీఎం



**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 1 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీలోని ఇందిరమ్మ కాలనీ వద్ద వరద ముంపు గురైన ప్రాంతాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పరిశీలించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సోమవరం నల్లచెరువు పొంగి ప్రవహించటంతో వైరా మున్సిపాలిటీలోని ఇందిరమ్మ కాలనీ లోతట్టు ప్రాంతం జలదిగ్బంధన అయింది దీంతో ఆ కాలనీ ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతానికి తరలించారు మధిర నుండి ఖమ్మం వైపు రోడ్డు మార్గం నుంచి వస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇందిరమ్మ కాలనీ సమీపంలో నీట మునిగిన పంట పొలాలను ఇందిరమ్మ కాలనీ ని పరిశీలించారు నీట మునిగిన ఇళ్ల కాలనీ ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. కొణిజర్ల ఏన్కూరు మండలాలలో వరద ముంపు గురైన ప్రాంతాలను అధికారులు పరిశీలించి స్థానిక ప్రజలను ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కౌన్సిలర్ సూర్యదేవర శ్రీధర్, బొర్రా రాజశేఖర్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పమ్మి అశోక్, తదితరులు పార్టీ నాయకులు ఉన్నారు.



వైరా



## నిరంతర వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు

# విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**౦- సెస్ డైరెక్టర్ సంధుపట్ల అంజిరెడ్డి**

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -01(అక్షరం న్యూస్ ):** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి శనివారం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వలన విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని ముస్తాబాద్ సెస్ డైరెక్టర్ సంధుపట్ల అంజిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయనను అక్షరం న్యూస్/టీవీ పలకరించగా విద్యుత్ ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదని తెలిపారు. విద్యుత్ లైన్లకు తగులుతున్న చెట్లను తాకరాదని అన్నారు. విద్యుత్ తీగలు చెట్టుకొమ్మలకు తగిలితే సంబంధిత అధికారికి తెలియజేయాలని సూచించారు. పార్కులలో గాని, స్టేడియంలో గాని విద్యుత్ స్థంబాలు ముట్టుకోరాదని తెలిపారు. ఇంట్లో వున్న స్విచ్ బోర్డులను తడి చేతులతో ముట్టుకోరాదని చెప్పారు. బయటపెట్టిన లైట్లు నీటితో తడవకుండా చూసుకోవాలని, కరెంటుకు సంబంధించిన వస్తువులు తడి చేతులతో తాకరాదని, చిన్న పిల్లలను కరెంటు వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాలని, ఉతికిన బట్టలు ఇనుప తీగెలపై వేయకూడదని తెలిపారు. గాలి, దుమారం, వర్షం వల్ల తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదన్నారు. ఇంట్లో వున్న వాటర్ హీటర్ స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టవలెనని తెలిపారు. ఉరుములు, మెరుపులతో వర్షం పడేటప్పుడు 'డిష్' కనెక్షన్




తీసివేయవలెనన్నారు. వర్షం పడుతున్నప్పుడు టివి, ఫ్రిడ్జ్, వాటర్ మోటర్స్, కంప్యూటర్‌లు స్విచ్ ఆఫ్ చేయాలని, లేనిచో వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం వుందని తెలియజేశారు. కరెంటు లైన్ల కింద సెల్ ఫోన్ పెట్టకూడదని తెలిపారు. ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైనా డ్యామేజ్ అయినచో సంబంధించిన అధికారి దృష్టికి తీసుకెళ్లాలని, ప్రతి కరెంటు వస్తువుకు 'ఎర్త్' తప్పనిసరిగా వుండాలని సూచించారు

## భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండండి..

**- భారీ వర్షాల కారణంగా స్కూల్ పిల్లలు వృద్ధులు మహిళలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రావద్దు...**

**- ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు**



**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్1 (అక్షరంన్యూస్ ):** గత రెండు రోజుల నుండి ఎడతెరప లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఖమ్మం జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు. ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. వర్షాలకు వాగులు వంకలు చెరువులు నిండి పలు గ్రామాలకు చెరువుల నుండి వాగుల ద్వారా భారీగా నీరు వచ్చే ప్రమాదం ఉన్నదని, చెరువులు కల్వర్టు (బ్రిడ్జి)ల వద్ద అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంత ప్రజలు మరియు పురాతనమైన శిధిలమైన భవనాలలో నివసించే వారు సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లాలని కోరారు. విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లు పట్ల రైతులు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. గ్రామాలలో వర్షాల వల్ల ఎక్కడైనా ఏమైనా అనుకొని ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉంటే వెంటనే 100 నెంబర్ కు ఫోన్ చేసి స్థానిక పోలీస్, రెవెన్యూ ,విద్యుత్ అధికారులకు, మండల పాలన అధికారులకు, కార్యదర్శులకు గ్రామపంచాయతీ సిబ్బందికి తెలిపారు.

## ప్రజల నుండి ప్రశంసలు పొందుతున్న పంచాయతీ కార్యదర్శులు





**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 1 ( అక్షరంన్యూస్)?:** తిరుమలాయపాలెం :మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు ఇండ్లలోకి చేరడంతో పంచాయతీ కార్యదర్శులు స్వయంగా పాల్గొని సహాయ కార్యక్రమాలు చేపట్టడంతో ప్రజల నుండి ప్రశంసలు పొందుతున్నారు. మండలంలోని తేట్టేలపాడు బీరోలు కాకరవాయి మేడిద పల్లి గ్రామాలలో వరద నీరు ఇళ్లలోకి చేరడంతో స్వయంగా పంచాయతీ కార్యదర్శులు వరద నీరు బయటకు వెళ్ళేటట్లు సహాయక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వినోద్ కుమార్, రామ్ లాల్, రమేష్, అనుష, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్లిన గ్రామ పంచాయతీ కార్యదర్శికి సన్మానం

**-బదిలీ పై వెళ్లిన గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వరూప కి**

**-సన్మానం చేసిన మహా సేన ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ సుంకే దుర్గా ప్రసాద్**




**చొప్పదండి /కరీంనగర్, సెప్టెంబర్ 01( అక్షరం న్యూస్ ):** చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామం లో గత 6 సంవత్సరాలుగా కాట్నపెల్లి పంచాయితీ సెక్రెటరీ గా గ్రామ ప్రజలకి సేవలంధించి కాట్నపెల్లి నుండి వేరే ఊరికి బదిలీపై వెళుతున్న గ్రామ పంచాయతీ సెక్రెటరీ స్వరూప కి మహాసేన ఫౌండేషన్ ద్వారా సన్మానము చేసినారు. ఏ కార్యక్రమం లో మహాసేన ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ సుంకే దుర్గా ప్రసాద్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు.. ఆరోగ్యశాఖ అధికారులతో మంత్రి దామోదర సమీక్ష..

**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 1 (అక్షరంన్యూస్):** హైదరాబాద్: రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తుండటం, సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నందున వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అధికారులతో సమావేశమయ్యారు. బీఆర్ అంబేడ్కర్ సచివాలయంలో ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో ఆదివారం సమీక్ష నిర్వహించారు.

వర్షాలు తగ్గే వరకు ఆసుపత్రుల్లో సిబ్బందికి సెలవులు మంజూరు చేయొద్దని డీఎంఈ వాణి, టీవీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్, డీహెచ్ రవీందర్ నాయక్‌ను ఆదేశించారు. డాక్టర్లు, స్టాఫ్ అందరూ హెడ్ క్వార్టర్స్‌లోనే ఉండాలని, ప్రతి ఒక్కరూ డ్యూటీలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్టిమేటెడ్ డెలివరీ డేట్(ఈడీడీ) దగ్గరగా ఉన్న గర్భిణులను ముందే హాస్పిటళ్లకు తరలించి, వెయిటింగ్ రూమ్స్ కేటాయించాలని ఆదేశించారు.

గర్భిణికి, ఆమెతో వచ్చిన కుటుంబ సభ్యులకు భోజన వసతి కల్పించాలన్నారు. అంబులెన్స్ సర్వీసులు అన్ని చోట్ల అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. మెడిసిన్, టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. పేషెంట్లకు అందించే ఆహారం, తాగునీరు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. వర్షాలు తగ్గిన తర్వాత దోమల బెడద ఎక్కువగా ఉంటుందని, తగ్గుముఖం పట్టిన వెంటనే జ్వరాలు విజృంభించే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.

ఈ విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఇందుకోసం పంచాయతీరాజ్, పురపాలక శాఖ సహకారం తీసుకోవాలని సూచించారు. మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీల హాస్టళ్లలో స్టూడెంట్స్‌కు అందజేసే ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గురుకులాల్లో పిల్లలకు అందించే భోజనం విషయంలోనూ

తగిన జాగ్రత్తలు పాటించేలా సంబంధిత శాఖ అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు..



## విశాఖపట్నం నేవల్ బేస్ డిఫెన్స్ నుంచి ఖమ్మం కు హెలికాప్టర్ తెప్పిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 1 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లాలో మున్నేరు వాగు వరద ఉధృతి వల్ల ఖమ్మం పట్టణం ప్రకాష్ నగర్, తీర్థాల, వాల్యతండా లో కొంతమంది చిక్కుకుపోయారు. వారిని రక్షించడానికి సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ పంపించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో ఫోన్లో మాట్లాడి చెప్పారు. అయితే హైదరాబాదులో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో హెలికాప్టర్ రావడానికి అనుకూలంగా లేకపోవడంతో విశాఖపట్నం నుంచి తెప్పించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. లివిశాఖపట్నంలో వర్షం లేనందున నేవల్ బేస్ డిఫెన్స్ అధికారులతో మాట్లాడి విశాఖపట్నం నుంచి ఖమ్మం కు హెలికాప్టర్ ను పంపించాలని కోరారులి. హెలికాప్టర్ పంపించడానికి వారు సానుకూలంగా స్పందించారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ ను అక్కడి అధికారులతో ఈ విషయమై సమన్వయం చేస్తున్నారు .

## రక్తదానం లో ఆదర్శము గా నిలుస్తున్న భూపాలపట్నం యువత



**చొప్పదండి /కరీంనగర్,సెప్టెంబర్ 01 (అక్షరం న్యూస్ ):** అత్యవసర పరిస్థితి లో రక్త దానం చేసి భూపాలపట్నం యువత ఆదర్శం గా నిలుస్తున్నారు. అత్యవసర పరిస్దితిలో గ్రామానికి చెందిన దాడి ప్రశాంత్,దాడి శ్రీను,దాడి అజయ్,నాంపెల్లి నరేష్, పులి పర్శురాం రక్తదానం చేసి ప్రాణం కాపాడినారు. రక్తదానం చేసిన రక్తదాతలకు ధన్యవాదములు, అలాగే రక్తదానం చేస్తున్నందుకు శుభాభినందనలు తెలిపారు.

## ఆర్నకొండ - రాగంపేట రోడ్డు లో బ్రిడ్జి నిర్మించాలి



**చొప్పదండి /కరీంనగర్,సెప్టెంబర్ 01 (అక్షరం న్యూస్ )?:** చొప్పదండి మండలం లోని ఆర్నకొండ నుంచి రాగంపేట -గోపాల్ రావ్ పేట వెళ్లే రోడ్డులో రాగంపేట వచ్చే ముందు పంది వాగుకి వెళ్లే నీటి ప్రవాహం గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కారణం గా రోడ్డు పై వరద నీరు నిలిచి ఆర్నకొండ - రాగంపేట వెళ్లే దారిలో ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. కావున ఇక్కడ ఒక చిన్న వంతెనను గానీ, బ్రిడ్జిని గాని నిర్మిస్తే భారీ వర్షాలు వచ్చినప్పుడు వరద నీళ్లు వంతెన కింది నుండి వెళ్లి ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది ఉండదని ప్రజలు కోరుతున్నారు.

# ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఎదురుకోవడానికి సిద్ధంగా ఉండండి

**- అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క...**
**- రెస్క్యూ టీం లను ఏర్పాటు చేసుకోవాలని హైడ్రాకు ఆదేశం..**
**- ఎలాంటి పరిస్థితులను ఎదుర్కోవడానికైనా కలెక్టర్లు సిద్ధంగా ఉండాలి ..**
**- వరద ముంపు ప్రాంతాల్లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించాలని కలెక్టర్లకు ఆదేశం ..**
**- వరద నీరు ఉధృతంగా ప్రవహించే రోడ్ల పైన వాహనాలను అనుమతించొద్దని పోలీస్ శాఖకు ఆదేశం ..**
**- ఖమ్మం నుంచి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క...**



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 1 (అక్షరంన్యూస్):** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు నేపద్యంలో ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కలెక్టర్లను ఆదేశించారు. ఖమ్మం నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి నది తీరం వెంబడి అధికారులు 24/7 అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు గురించి ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, రాష్ట్ర ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. సచివాలయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి లు పాల్గొన్నారు. సోమవారం కూడా రాష్ట్రంలో భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ చేసిన సూచనలను పాటించి లోతట్టు ప్రాంతాలు వరద ప్రభావిత ముంపు గ్రామాల్లో విద్యా సంస్థలకు సెలవులను ప్రకటించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. చెరువుల ఆక్రమణలు తొలగించే పనిలో నిమగ్నమైన హైడ్రా ప్రస్తుతం తొలగింపులను రెండు మూడు రోజుల పాటు విరామం ప్రకటించి ఈ విపత్తును ఎదుర్కొనేందుకు రెస్క్యూ ఆపరేషన్ టీమ్ లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో ముందు జాగ్రత్తగా తీసుకోవాల్సిన చర్యల గురించి హైడ్రా యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని పేర్కొన్నారు. వరద ముప్పు ప్రాంతాల్లో సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, అవసరమైన ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలకు తరలించి తగిన భోజన వసతి, వైద్య సదుపాయం ఏర్పాటు చేయాలని చెప్పారు.

వరద ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్యలను చేపట్టాలని అత్యవసర సేవలకు కావాల్సిన నిధులను ఆర్థిక శాఖ ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. వర్షాల నేపథ్యంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని ఉదయం మధిర తహశీల్దార్ కార్యాలయం నుంచి ఎన్పీడీసీఎల్ పరిధిలో ఉన్న విద్యుత్ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించినట్లు వెల్లడించారు. విద్యుత్తు, మంచినీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. వరద నీరు ఉధృతంగా ప్రవహించే రోడ్ల పైన వాహనాలను అనుమతించొద్దని పోలీస్ శాఖను ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో శనివారం

అర్ధరాత్రి నుంచి పరిస్థితిని స్వయంగా తాను పర్యవేక్షిస్తున్నానని చెప్పారు. మధిర మండలం వంగవీడు గ్రామంలో వాగులో చిక్కుకున్న మత్స్య కార్మికుడు వెంకటేశ్వర్లను రక్షించినట్లు చెప్పారు.

**రాష్ట్ర ప్రభుత్వం చాలా అలర్ట్ గా ఉంది..**

రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న

వర్షాలపై రాష్ట్ర ప్రభుత్వం చాలా అలర్ట్ గా ఉన్నదనీ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు, చర్యలు తీసుకున్నదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన తర్వాత మీడియాతో డిప్యూటీ సీఎం మాట్లాడారు.

వరద ముంపు, లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి అధికారులను అప్రమత్తం చేసి ముమ్మరంగా సహాయక చర్యలను చేపడుతున్నట్లు వివరించారు. జంట నగరాల్లో వరదల వల్ల ఏర్పడే విపత్తును ఎదుర్కోవడానికి హైడ్రా ను సన్నద్ధం చేశామని వెల్లడించారు. ఆపరేషన్ రెస్క్యూ టిమ్ లను అందుబాటులో ఉంచామని చెప్పారు.

# పునరావాస కేంద్రాన్ని సందర్శించిన వైరా ఎమ్మెల్యే









**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 1 ( అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డుల ముంపుకు గురైన ప్రజలను స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పునరావస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వారిని అక్కడ ఉంచటం జరిగింది. అక్కడికి చేరుకొని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ వారిని పరామర్శించి వారికి ధైర్యాన్ని ఇచ్చి సంబంధిత అధికారులను వారికి నిత్యం అందుబాటులో ఉండాలని ఆదేశించారు .ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు, కట్ల రంగారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, కౌన్సిలర్ సూర్యదేవర శ్రీధర్, మట్టూరి కృష్ణారావు, యూత్ నాయకులు కొప్పురావూరి శబరినాథ్, పనితి శ్రీను, కన్నెగంటి చిన్న హుస్సేన్, అధికారులు మున్సిపల్ చైర్మన్ వేణు, తాసిల్దార్ శ్రీనివాసరావు, వైరా ఎస్సై వంశీ కృష్ణ భాగ్యరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# వరదతో ఉక్కిరిబిక్కిరి జనవాసాలు దిగ్వందనం ..





**- రంగంలోకి దిగిన ఎన్ డి ఆర్ బృందాలు ...**
**- జిల్లా కలెక్టర్ ముజామ్మి ల్ ఖాన్, జిల్లా సీపీ సునీల్ దత్ ప్రత్యేక పర్యవేక్షణ ...**
**- రాకాసి తండాలో 52 మందిని సురక్షితంగా కాపాడిన ఎన్ డిఆర్ బృందాలు ...**

**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్1 (అక్షరంన్యూస్ ):** అకాలంగా కురిసిన భారీ వర్షానికి జనసంద్రం ఉక్కిరి బిక్కిరి అయింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి వరద పోటెత్తడంతో పలు గ్రామాలకు వెళ్లే రహదారులు,చెరువు కట్టలు తెగి,విద్యుత్ స్తంభాలు,వృక్షాలు నేలకొరిగాయి. శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి తిరుమలయపాలెం మండలంలోని బీరోలు, హస్నాబాద్-సుబ్లేడు చెరువు కట్టలు తెగిపోయాయి.వరద తాకిడికి కొక్కిరేణి-ఎర్రగడ్డ గ్రామాల మధ్య రహదారి తెగిపోయింది. బీరోలు చెరువు కట్ట తెగడంతో, బందంపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలోకి వరద చేరి,రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచాయి.హస్నాబాద్-సుబ్లేడు గ్రామాల మధ్య ఉన్న ముత్యాలమ్మ కుంట చెరువు కట్ట తెగింది.మేడిదపల్లి చెరువు నిండి పొర్లండంతో పక్కనే ఉన్న ఎస్సీ కాలనీలోకి వరద నీరు చేరగా, కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాకరవాయి-సోలిపురం, కుడాలి వద్ద ఉన్న కోళ్లఫామ్ లోకి భారీగా వరద నీరు చేరగా, కోళ్లు మృత్యువాత పడ్డాయి.అజ్మీరతండా పరిధి,రాకాసి తండా సమీపాన ఉన్న ఆకేరుకు భారీగా వరద పోటెత్తడంతో, రాకాసి తండా జలమయమయ్యాయి,52మంది తండా వాసులు ఆకేరు వరదలో చిక్కుకున్నారు.ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రక్షణ చర్యలు చేపట్టి,వరదల్లో చిక్కుకున్న భాదితులను క్షేమంగా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కాగా ఆకేరుకు పోటెత్తిన వరద గతంలో 1974 సంత్సరంలో వచ్చిందని, అప్పటినుంచి అలాంటి వరద చూడలేదని,మళ్ళీ ఇప్పుడు ఆకేరుకు అంతటి వరద చేరిందని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతి రెడ్డి తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ మండలంలో పర్యటించి,ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. తహసీల్దార్ పివి రామకృష్ణ, ఎంపీడీఓ షేక్ సిలార్ సాహెబ్,ఎస్సై కూచిపూడి జగదీష్, డిప్యూటీ తాసిల్దార్ నరసింహారావు సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్ స్పెషల్ ఆఫీసర్ ఉదయశ్రీ పంచాయతీ కార్యదర్శి అనూష, మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్ బోడ మంగి లాల్ నాయక్ మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ అజ్మీర బాలాజీ నాయక్ వివో ఏ ల జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609